

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 21 జూన్ 2024 12పేజీలు


# వన్య ప్రాణుల వధ..
# ఉన్నతాధికారుల ప్రయత్నం వృధా

- అటవీ ప్రాంతాల్లో విచ్చలవిడిగా జంతువుల వేట..
- వేటగాళ్లతో కుమ్మక్కై వాటాలు పంచుకుంటున్న కిందిస్థాయి సిబ్బంది

**సూర్య మల్యాల**

మండలంలోని అటవీ శాఖ పరిధిలో వన్య ప్రాణుల వేట విచ్చలవిడిగా కొనసాగుతోంది. ఒకవైపు జిల్లా అటవీ శాఖ అధికారి బి వెంకటేశ్వ రరావు తనదైన శైలిలో వేసవికాలంలో అడవుల్లోని మూగజీవాలకు దాహార్తిని తీర్చేందుకు వాటర్ సాసర్లను ఏర్పాటు చేసి వన్యప్రాణులకు దప్పిక తీర్చే ప్రయత్నం చేస్తుండగా దాన్ని ఆసరాగా తీసుకొని క్షేత్రస్థాయి సిబ్బంది లో కొందరు వేటగాళ్లతో కుమ్మక్కై వన్య ప్రాణుల, మూగజీ వాలను హతమార్చి దాని మాంసాన్ని అమ్ముకుని వాటాలు పంచుకు ంటున్నారు.కొడిమ్యాల రేంజ్ పరిధిలోని మద్దుట్ల, నూక పల్లి, గొర్రె గుండం, ఓబులాపూర్, ప్రాంతాల్లో అధిక భాగం గుట్టలు అటవీ ప్రాంతా లు ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో అనేక రకాలైన జంతువులు దుప్పులు, మను పోతులు, కొండ గొర్రెలు, మేకం, అడవి పందులు తదితర మూగజీవాలు వందల సంఖ్యలో ఉన్నాయి. అక్రమ సంపాదనకు అలవాటు పడ్డ ఆ క్షేత్రస్థాయి అధికారి ఒకరు ఈ ప్రాంతంలో వన్యప్రాణుల వేట కొనసాగించే (మిగతా 2లో)



## విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

- నులిపురుగులను పూర్తిగా నిర్మూలించాలి
- పాఠశాలల్లో సౌకర్యాలను వినియోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమం ప్రారంభం

2లో...



## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కీలక పదవి దక్కనుందా?

2లో...

**సూర్య కొడిమ్యాల**



## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

- ప్రజావాణిలోనే కాదు... ప్రతిరోజు అందుబాటులో ఉంటా...
- కలెక్టర్ కోయ శ్రీహర్ష....

2లో...




## సూర్య దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు




## సూర్య దినపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు



# వన్య ప్రాణుల వధ... ఉన్నతాధికారుల ప్రయత్నం వృధా

**(మొదటి పేజీ తరువాయి)**

ఒక ముఠాతో సత్సంబంధాలను కొనసాగిస్తూ మూగజీవాలను వేటాడి చంపి దాని మాంసాన్ని అమ్ముకొని వేటగాళ్లలో భాగమై తాను స్ట్రిక్టుగా విధులు నిర్వహిస్తున్నట్లు ప్రజలకు ఫోజులు కొడుతున్నాడని ఆయా గ్రామాల్లో పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఆయా ఫారెస్ట్ బీట్లలో ఈ ముఠా జంతువులను వధించడమే కాకుండా విలువైన టేకు చెట్లను సైతం నరికి కర్రను ఇతర గ్రామాలకు అవసరం ఉన్నవారికి అక్రమంగా సరఫరా చేస్తున్నారని సమాచారం. అటవీ మూగజీవాల మాంసం వ్యాపారం, వన సంపదను అక్రమంగా నరికి సొమ్ము చేసుకుంటున్న ఈ అధికారి నెల సంపాదన దాదాపు 3 లక్షల పైచిలుకే ఉంటుందని ఇతని ముఠా సభ్యులు బహిరంగంగానే మాట్లాడడం ఆయా గ్రామాలలో విశేష ప్రచారంలో ఉన్న మాట. ఈ ఈ బీట్లలో పనిచేసే అధికారి ముఠాలో చాలా నిష్ణాతులైన వేటగాళ్లు ఉన్నట్లు సమాచారం. మద్దుట్ల, రామన్నపేట, పోతారం, రాజారం నూకపల్లి, గొర్రె గుండం ఈ గ్రామాలలోని వేటగాళ్లు అందరూ ఈ అధికారి కనుసన్నలలోనే తమ రోజువారి కార్యకలాపాలు నిర్వహిస్తూ జంతువులను చంపి మాంసం అమ్మితే వచ్చిన దాంట్లో నుంచి వాటాగా ఏ రోజుకు ఆ రోజే అధికారి చేతిలో పెడతారని వేటగాళ్లే ఆయా గ్రామాల్లోని తమ సన్నిహితుల వద్ద మాట్లాడుతుండడం విశేషం. వేసవికాలం ప్రారంభమైన నాటి నుండి మే, జూన్ మాసాలలో అత్యంత ఎక్కువగా దాదాపు 20 మూగజీవాలను దారుణంగా ఈ ముఠా వేటాడి చంపిందని ఆయా గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. కొండ ప్రాంతాల్లోని మూగజీవాలు దాహార్తిని తీర్చుకునేందుకు ఆయా ప్రాంతాల్లోని వ్యవసాయ బావులు, కుంటలు, చెరువుల సమీపానికి రావడం వాటి ఉనికిని పసిగట్టిన ఈ వేటగాళ్లు ఆయా ప్రాంతాల్లో అత్యంత శక్తివంతమైన హై వోల్టేజ్ విద్యుత్ కంచె ఏర్పాటు చేసి మూగ జీవాలను దారుణంగా హతమారుస్తున్నారు. వన్య ప్రాణుల మాంసాన్ని ఇక్కడి నుండి తీసుకువెళ్లి కిలో 500 నుండి 1000 రూపాయల వరకు వివిధ ప్రాంతాల్లో విక్రయించేందుకు దళారులు కూడా ఉండడం విశేషం. ఇక టేకు కలప అక్రమ రవాణాకు ఈ ప్రాంతంలో ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగుతుందని ఆయా గ్రామాల్లోని రోడ్ల వెంట దొంగలు నరికిన టేకు చెట్ల ను చూస్తే ఈ అధికారి ముఠా ఏ స్థాయిలో జంతు, వన మేధం వ్యాపారం నిర్వహిస్తుందో మనకు అర్థమవు తుంది. ఇంత విచ్చలవిడిగా జంతువులను వేటాడడం చెట్లను అక్రమంగా నరకడం చేస్తున్న ముఠాతో సత్సంబంధాలు కలిగిన ఆ బీట్ ఆఫీసర్ పై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ఎవరికి అంతుచిక్కని ప్రశ్న. ఇకనైనా పై అధికారులు వెంటనే స్పందించి ఈ ప్రాంతంలో జరుగుతున్న ఈ ముఠా అక్రమాలను అరికట్టేందుకు విచారణ చేపట్టి సంబంధిత అధికారిపై చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించి మూగజీవాలను, వన సంపదను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నులిపురుగులను పూర్తిగా నిర్మూలించేందుకు 1 నుంచి 19 వయస్సున్న చిన్నారులు, విద్యార్థులందరికీ వైద్య సిబ్బంది ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. నులిపురుగుల వల్ల అనారోగ్య సమస్యలు ఎక్కువగా వస్తాయని పేర్కొన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కరీంనగర్ పట్టణం సప్తగిరి కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, నగర మేయర్ వై సునీల్ రావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు శుభ్రత పాటించాలని, చేతులు, కాళ్లను శుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. పరిశుభ్రతతోనే వ్యాధులను పూర్తిగా నియంత్రించవచ్చని తెలిపారు. అపరిశుభ్రంగా ఉండడం వల్లే అనారోగ్య సమస్యలు తరుచూ వస్తుంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా వేసుకోవాలని సూచించారు. గురువారం మాత్రలు వేసుకుని వారు ఈనెల 27వ తేదీన వేసుకోవాలని పేర్కొన్నారు. నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని వ్యాసం రాయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. తద్వారా చక్కగా చదువుకొని అత్యుత్తమ ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. నులిపురుగుల నివారణ కోసం విద్యార్థులు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మేయర్ ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, నగర మేయర్ వై సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ చాడగొండ బుచ్చిరెడ్డి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, డీఈవో జనార్దన్ రావు, డీఐఓ సాజిదా అతహరి, సల్ల రవీందర్, కార్పొరేటర్లు బండారి వేణు, కచ్చు రవి, సెక్టోరల్ అధికారి అశోక్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ నాజియా ఫాతిమా, ఎంఈఓ మధుసూదనా చారి, ఆర్బీఎస్ కే డాక్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కీలక పదవి దక్కనుందా?

**సూర్య కొడిమ్యాల**



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు రానున్న రోజులలో కీలక పదవి దక్కనుందా? అంటే అవుననే సమాధానాలు కాంగ్రెస్ పార్టీ వర్గాల నుండి వినిపిస్తుంది. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గత శాసన సభ ఎన్నికలలో భారీ మెజారిటీతో విజయం సాధించాడు. ఆయన విద్యావంతుడు కావడం, యువకుడు కావడం, ఎస్సి మాలా సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే ఉమ్మడి జిల్లా లో ఒక్కరే ఉండటం, కలిసి వచ్చే అంశాలుగా ఉన్నాయి. ఈయన కు వీలైతే ప్రభుత్వం లో కీలక పదవి,ప్రభుత్వం లో వీలు కాకపోతే కాంగ్రెస్ పార్టీ లో కీలక పదవి వరించనుందని, ఆ విధంగానే కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ ఆలోచిస్తున్నట్లు పార్టీ వర్గాలలో జోరుగా చర్చ జరుగుతోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో (13) పదమూడు శాసన సభ స్థానాలు ఉండగా గత శాసన సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ (8) ఎనమిది స్థానాలను గెలుచుకుంది. దీంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కు దుద్దిల్ల శ్రీధర్ బాబు కు, పొన్నం ప్రభాకర్ లకు మంత్రి పదవులు దక్కాయి. దీంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కు రెండు కీలకమైన మంత్రి పదవులు దక్కాయి. దీంతో పాటు ప్రభుత్వ విప్ పదవులు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మన్ కుమార్ లకు అవకాశాలు రావడం జరిగింది. రానున్న రోజులలో పిసిసి నూతన కమిటీ నీ నియమిస్తారని జోరుగా చర్చ జరుగుతోంది. ప్రస్థత పిసిసి అధ్యక్షులు సీఎం రేవంత్ రెడ్డి రెండు పదవులను నిర్వహిస్తున్నారు. దీంతో పిసిసి పదవి వేరే వాళ్ళకు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ నిర్ణయం తీసుకున్నదని పార్టీ వర్గాలలో జోరుగా చర్చ జరుగుతోంది. దీంతో ఆ పదవి పై జిల్లా కు చెందిన బలమైన బీసీ సామాజిక వర్గానికి చెందిన మంత్రి ఆ పదవిని ఆశిస్తున్నారు అని పార్టీ హైకమాండ్ కూడా ఆయన పేరు ను పరిశీలిస్తున్నారు అని పార్టీ వర్గాలలో జోరుగా చర్చ జరుగుతోంది. దీంతో ఇదే జరుగుతే చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు ప్రభుత్వం లో ప్రాధాన్యత గల పదవి రానున్నాదని ఆయన అనుచరులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలలో చర్చ జరుగుతోంది. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విద్యావంతుడు కావడం,యువకుడు కావడం, ఎస్సి మాలా సామాజిక వర్గానికి చెందిన వారు కావడం,సీఎం రేవంత్ రెడ్డి కి అత్యంత సన్నిహితుడు కావడం, వివాదాలకు దూరంగా ఉండటం ఈయనకు కలిసి వచ్చే అంశాలు గా ఉన్నాయి. ఒక వేళ ప్రభుత్వం లో అవకాశం రాకపోతే కాంగ్రెస్ నూతన పిసిసి కమిటీ లో కీలక పదవి వచ్చే అవకాశం ఉన్నదని ఆయన అనుచరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు ప్రభుత్వం లో ప్రాధాన్యత గల పదవి రానుందా? లేకా కాంగ్రెస్ పార్టీ లో కీలక పదవి దక్కను%శీ%దా అనేది కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ తీసుకునే నిర్ణయాల పై ఆధారపడి ఉంది ఇది రానున్న రోజులలో తేలనుంది.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం అని పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఇక నుండి ప్రజలు ప్రజావాణి కార్యక్రమంలోనే కాకుండా మిగిలిన రోజుల్లో పని దినాలలో తనను కలవోచ్చని తెలిపారు. ప్రజా సమస్యల గురించి దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో నిర్వహిస్తున్నా మని, దానితో పాటు మిగిలిన కార్యాలయ పని దినాలలో విజిటింగ్ సమయంలో జిల్లా కలెక్టర్ ను కలవోచ్చని అన్నారు. మంగళవారం నుంచి శనివారం వరకు పని దినాలలో సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు తాను అందుబాటులో ఉంటానని, వివిధ సమస్యలు, పనులు ఉన్న సందర్శకులు, ఫిర్యాదుదారులు, ప్రజలు ఆ సమయంలో నేరుగా తనను కలవోచ్చని తెలిపారు. వివిధ సమస్యలపై దరఖాస్తులు సమర్పించాలనుకునే వారు విజిటింగ్ సమయంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు రావాలని, మిగిలిన సమయాల్లో వచ్చి, వేచి ఉండి తమ సమయాన్ని వృధా చేసుకోవద్దని కలెక్టర్ పేర్కొన్నారు.

## నులిపురుగుల నివారణ అందరి బాధ్యత

**- మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి**

**సూర్య జగిత్యాల**



నులిపురుగుల నివారణ అందరి బాధ్యత అని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. గురువారం పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి మాట్లాడారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుతోపాటు అన్నిరంగాల్లో రాణిస్తారని తెలిపారు. నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను ప్రతీ విద్యార్థికి తప్పనిసరిగా వేయాలన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతోపాటు చుట్టూ ఉన్న వారినిసైతం పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. సమీయుద్దీన్, డాక్టర్ జైపాల్ రెడ్డి పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధిలో జిల్లా ప్రథమ స్థానంలో నిలవాలి

**- జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత**

**సూర్య జగిత్యాల**



అభివృద్ధిలో జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవాలని జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఆకాంక్షించారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జగిత్యాల జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన సత్యప్రసాద్ ను గురువారం కలిసి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజశారు. అనంతరం జగిత్యాల జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. వారి వెంట జెడ్పీ సీఈఓ రఘువరణ్ ఉన్నారు.



## ఘనంగా మున్నూరు కాపు సంఘం సభ్యుల పోచమ్మ తీర్థాలు

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ మండల కేంద్రము లోని మున్నూరు కాపు సంఘం సభ్యుల పోచమ్మ తీర్థాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆనవా యి తిగా సారుగమ్మ తల్లి వద్ద మొక్కులు చెల్లించి పోచమ్మ వద్ద మేకలు బలిచ్చి మొక్కులు చెల్లించి తల్లి దీవెనలతో వర్షాలు కురిసి పంటలు సమ్రుద్ధిగా పండాలని మొక్కులు తీర్చు కుంటారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జైశెట్టి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు అప్పాల జలేందర్, కార్యవర్గ సభ్యులు మల్లయ్య, ప్రభాకర్, అశోక్, మహిళలు పాల్గొన్నారు.

## నేలలో తేమ ఉన్నప్పుడే విత్తనాలు విత్తుకోవాలి

**- జిల్లా వ్యవసాయ అధికారిణి వాణి**

**సూర్య బీర్పూర్**



నేలలో తేమ ఉన్నప్పుడె విత్తనాలు విత్తుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిణి వాణి రైతులకు సూచించారు. గురు వా రం బీర్పూర్ మండలంలో వ్యవ సా యం పై రైతులకు అవగాహన కల్పించారు. రైతుల పంట పొలాల వద్దకు వెల్లి మట్టి నమూనాలు తీసె వెలుకవులు, ఎరువుల మోతాదు వాటి ప్రాదా న్యతను రైతులకు వివరించారు. అదే విదంగా సరైన వర్షాపాతం పసుపు పం ట విత్తే ముందు విత్తన శుద్ది చేసుకోవాలన్నారు. తద్వారా పంటల చీడ పురు గులను ముందుగానే అరికట్ట వచ్చని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి జె అనూష, ఎఈవో సందీప్, శిరీష, కృష్ణ రావు రైతులు పాల్గొన్నారు

# కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కు పలువురి అభినందనలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రిగా భాద్యతలు స్వీకరించి తొలిసారి కరీంనగర్ విచ్చేసిన బండి సంజయ్ కుమార్ ను పలువురు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి అభినందనలు తెలిపారు.వారిలో నగర మేయర్ సునీల్ రావు, మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ స్వరూప రాణి,పలువురు వున్నారు.కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను కలిసిన కరీంనగర్ మేయర్ సునీల్ రావు శాలువా కప్పి సన్మానించిచారు.బండి సంజయ్ కు కేంద్ర



మంత్రి దక్కడం ఆనందంగా ఉందనీ...కరీంనగర్ కు స్మార్ట్ సిటీ నిధులు తీసుకురావడంలో బండి సంజయ్ క్రుషి చేశారని మేయర్ సునీల్ రావు



అన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ పనుల పూర్తిలో బండి సంజయ్ సహకారం మరువలేనిది అని మేయర్ సునీల్ రావు అన్నారు.ూ







## పాల కేంద్రం అభివృద్ధికి కృషి చేస్తా

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామ కరీంనగర్ డెయిరీ అధ్యక్షుడిగా కయ్యం సుధాకర్ గురువారం ఎన్నికయ్యారు.డెయిరీ రూట్ సూపర్వైజర్ అప్పల మల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో కయ్యం సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. తనపై నమ్మకంతో తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్న డైరెక్టర్లకు పాల ఉత్పత్తిదారులకు సుధాకర్ ధన్యవాదాలు తెలియజేశారు.అందరి సహకారంతో పాల కేంద్రం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పైడిపల్లి సతీష్,పందిపెల్లి శ్రీనివాస్, జెట్టి తిరుపతి,మకుటం శ్రీనివాస్,బూస బాలయ్య,పైడిపల్లి లక్ష్మి,కయ్యం రవి,పైడిపల్లి మల్లయ్య,ముప్పిడి మధుసూదన్ రెడ్డి,సెక్రటరీ గా జెట్టి రాజు,పాల ఉత్పత్తిదారులు, సభ్యులు పాల్గొన్నారు.

## సుస్థిర పారిశుద్ధ్య నిర్వహణకు యూనిసెఫ్ సహకారం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జిల్లాలో సుస్థిర పారిశుధ్య నిర్వహణకు యూనిసెఫ్ తమ వంతు సహకారం అందిస్తుందని, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ మూడు రాష్ట్రాల యూనిసెఫ్ ప్రతినిధుల సదస్సు, జిల్లా కేంద్రంలో 3 రోజుల కొరకు నిర్వహిస్తున్నారు..పిల్లలు, మహిళలు ఆరోగ్య ఎదుగుదలకు యూనిసెఫ్ గత కొంత కాలంగా, వివిధ దేశాలలో, వివిధ రకాలుగా సహకా రం అందిస్తుందని, ముఖ్యంగా అతి బీద, వెనుకబడిన, గిరిజన ప్రాంతాలలో మరింతగా పనిచేస్తుందని,ఈ సంస్థలో పనిచేసే ప్రతి ఒక్క ప్రతినిధి, మానవతా హృదయాలతో, అంకితభావంతో, నిబద్ధతతో పనిచేయాలని సదస్సుకు అధ్యక్షత వహించిన రాష్ట్ర వాష్ స్పెషలిస్ట్ వెంకటేష్ చెప్పారు..(3) రోజులు జరుగునున్న ఈ సదస్సులో యూనిసెఫ్ ద్వారా ఈ (3) రాష్ట్రాలలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలు, వాటి అమలు, భవిష్యత్ ప్రణాళిక తదితర అంశములు చర్చించనున్నట్లు తెలిపినారు. ఈ సదస్సు గతంలో హైదరాబాదులో నిర్వహించేవారని, ఇప్పుడు కరీంనగర్‌లో నిర్వహించడం హర్షనీయమని యూనిసెఫ్ ప్రాజెక్టు జిల్లా సమన్వయకర్త కిషన్ స్వామి పేర్కొన్నారు.ప్రతికూల భావోద్వేగాలను నిర్వహించడం అంశంపై, బెంగళూరుకు చెందిన వికాస నిపుణులు కుచ్చి కృష్ణన్ ఇచ్చిన ఉపన్యాసం, సబికులను పని దిశగా పునరంకితం చేయుటకు దోహదం చేశాయి.వివిధ రాష్ట్రాల నుండి హాజరైన కన్సల్టెంట్లు, ప్రభాత్, కాశీనాథ్, నర్సింహారెడ్డి, దిలీప్, గిరీష్, సుదీర్, ఫణీంద్ర కుమార్ జిల్లా స్వచ్ఛభారత్ సమన్వయకర్తలు రమేష్ , వేణు, యూనిసెఫ్ క్లస్టర్ ఫెసిలిటేటర్స్ కళ్యాణి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధి లోని కిష్టంపల్లి చెందిన కదారి అంజి (అక్షయ్ కుమార్) అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పెద్దపల్లి మండలం పరిధిలోని సబ్బితం శివారు లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంకు వద్ద వాహనం ఢీకొని మృతి చెందాడు . అతని శరీరం పూర్తిగా నుజ్జునుజ్జయింది. మృత దేహాన్ని పెద్దపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. మృత దేహాన్ని పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు పరిశీలించి కుటుంబాన్ని పరామర్శించారు.

## నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 18 గ్రామాలలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో, అన్ని అంగనివాడి స్కూల్ లలో గురువారం నులిపురుగుల నివారణకై 1 నుండి 19 సంవత్సరాల పిల్లలందరికి ఆల్బండాజోలు మాత్రలను జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా పంపిణీ చేశామని మండల వైద్యాధికారి డాక్టర్ వి.తులసిదాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందకుంట పీహెచ్ సి పరిధిలో 1886 మంది పిల్లలకి మాత్రలను వేశామని, అలాగే ఈరోజు మిస్సయిన మిగతా పిల్లలకి ఈ నెల 27 న అన్ని గ్రామాలలోని పాఠశాలలో ఆల్బండాజోలు మాత్రలు వేయడం జరుగుతుందన్నారు. అనంతరం నేషనల్ డెవర్మింగ్ ప్రోగ్రాం పైన పాఠశాలల పిల్లలతో ర్యాలీ ని నిర్వహించారు.నులిపురుగుల వల్ల పిల్లలలో ఏకగ్రత లోపించడం, రక్తహీనత, బుద్ధి మాంద్యం, పోషకాహార లోపం వంటి లక్షణాలు ఏర్పడతాయన్నారు. కావున పిల్లలందరికి 1 నుండి 2 సంవత్సరాల పిల్లలకి సగం మాత్ర,, 3 నుండి 19 సంవత్సరాల పిల్లలందరికి 400 mg ఆల్బండాజోలు మాత్రలు తప్పకుండ వేయించాల న్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తులసిదాస్, డాక్టర్ కళ్యాణ్, సిహెచ్ఓ వి.శ్యామల, హెల్తూ ఎడ్యుకేటర్ ఎ. మోహనరెడ్డి. సాంబయ్య ఏడమాస్టర్, సునీత, ఏఎన్ఎం స్వప్న, రేణుక ఆశాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**– మండల బిజెపి అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి**

**సూర్య, ఇల్లందకుంట**



మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా సుమారు 2 లక్షల 20 వేల మెజారిటీతో గెలుపొంది, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొట్టమొదటి సారిగా హుజురాబాద్ నియోజకవర్గంలోని ఇల్లంధకుంట మండల కేంద్రంలో అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి దైవ దర్శనానికి శుక్రవారం రావడం జరుగుతుందని, కావున పెద్ద ఎత్తున ఇల్లంధకుంట మండలంలోని బిజెపి శ్రేణులు తరలివచ్చి బండి సంజయ్ కి స్వాగతం పలికి కార్యక్రమాన్ని విజయవంతం తెలియజేయాలని తిరుపతిరెడ్డి కోరారు. బండి సంజయ్ కుమార్ ఇల్లందకుంటలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేయాలనే కృత నిశ్చయంతో ఉన్నాడని, తప్పకుండా రాబోయే రోజుల్లో ఈ ఆలయ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులు తీసుకువస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి హెూదాలో బండి సంజయ్ ఇక్కడికి రావడం చాలా సంతోషంగా ఉందని, వారి రాక పట్ల బీజేపీ కార్యకర్తలు చాలా సంతోషిస్తున్నారని, రాబోయే రోజుల్లో మండలంలో బిజెపి పార్టీ పటిష్టతకు వారి పర్యటన దోహదపడుతుందని అన్నారు.

## పాఠశాల విద్యార్థులచే యోగా ర్యాలీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పదవ అంతర్జాతీయ యోగా దినో త్సవం పురస్కరించుకొని కరీంనగర్ రామ్ నగర్ లోని ఆయుష్ వైద్యశా ల ఆధ్వర్యంలో గురువారం రోజు యోగ ర్యాలీని నిర్వహించారు. వరంగల్ ప్రాంతీయ ఉపసంచాల కులు డాక్టర్ బి రవి నాయక్ ఆదేశాల మేరకు ఆయుర్వేద, హెూమియో, యునాని ఆయుష్ ఆరోగ్య మందిర్ల వైద్యాధికారులు ,సిబ్బంది ,ఈ ర్యాలీలో పాల్గొన్నారు.రాంనగర్లోని వేదం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా యునాని ఆయుర్వేద సీనియర్ వైద్యాధికారులు డాక్టర్ యస్రబ్ సుల్తానా, డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీ శుక్రవారం రోజు స్థానిక అంబేద్కర్ స్టేడియంలో పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఉదయం ఏడు గంటలకు అందరూ విధిగా రావాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## షిరిడి సాయినాథ్ ఆలయ 16వ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం పీచుపల్లి గ్రామంలోని శ్రీ షిరిడి సాయినాథ్ ఆలయ 16వ వార్షికోత్సవ వేడుకలు అర్చకులు గంగు నాగేశ్వర శర్మ ఆధ్వర్యంలో గురువారం వైభవంగా జరిగాయి. అర్చకులు గంగు నాగేశ్వర శర్మ ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి నవగ్రహ హెూమం పూజ కార్యక్రమంలో పెద్ద ఎత్తున దంపతులు పాల్గొన్నారు.ఈ వార్షికోత్సవ వేడుకల్లో ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు.పీచుపల్లి,చిన్న ముల్కనూర్, చిగురుమామిడి, సీతారాంపూర్, లంబాడిపల్లె తదితర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధి కురిసి,పంటలు బాగా పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని,గొడ్డు గోదా సల్లగా ఉండాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయాన్ని భక్తుల విరాళాలతో అద్భుతంగా నిర్మించారు.ఈ కార్యక్రమంలో గడ్డం మోహన్ రెడ్డి,గడ్డం ఎల్లారెడ్డి, గడ్డం జగ్గారెడ్డి,దెంచనోజు రమేష్ చారి,యాల్ల జనార్ధన్ రెడ్డి,పీచు మల్లారెడ్డి,పీచు రాంరెడ్డి,పీచు సత్యనారాయణ రెడ్డి,గడ్డం సుధాకర్ రెడ్డి,బుద్ధార్తి మహెందర్, దెంచనోజు చంద్రశేఖర్,నేరెల్ల రమేష్,పీచు రమేష్ రెడ్డి, దెంచనోజు శ్రీకాంత్,బాల గణేశ్ యూత్ సభ్యులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన నగర మేయర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నగరపాలక సంస్థ కార్పొరేటర్ గా పని చేసి... రెండు సార్లు ఎంపీగా ఎన్నికై కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి పదవిలో మొదటి సారి నగరానికి వచ్చిన బండి సంజయ్ కుమార్ ను నగరపాలక సంస్థ మేయర్ యాదగిరి సునీల్ రావు మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం రోజు నగరంలోని మహాశక్తి దేవాలయం వద్ద కేంద్ర మంత్రి బండి సంజయ్ గారిని కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. కేంద్ర కేబినెట్ లో హెూం శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మేయర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ తో నగరపాలక సంస్థ కు చెందిన స్మార్ట్ సిటీ తో పాటు ఇతర అభివృద్ధి అంశాల పై చర్చించారు. అనంతరం మహాశక్తి ఆలయంలో అమ్మవార్లను దర్శించుకొని పత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... నగరపాలక సంస్థ లో సహచర కార్పొరేటర్ గా పనిచేసి... రెండు సార్లు కరీంనగర్ ఎంపీగా ఎన్నికై కేంద్ర కేబినెట్ లో బండి సంజయ్ కేంద్ర మంత్రి కావాడం నగర ప్రజలకు గర్వకారణం అన్నారు. కేంద్ర కేబినెట్ మంత్రిగా పదవి భాద్యలు తీస్కోని... మొదటి సారిగా కరీంనగర్ నగరానికి వచ్చిన బండి సంజయ్ గారిని ఈ రోజు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు. కరీంనగర్ నగరంలోని స్మార్ట్ సిటీ తో పాటు నగరపాలక సంస్థ ఇతర అభివృద్ధి కార్యక్రమాల పై సంజయ్ గారితో చర్చించామని తెలిపారు. నగరాన్ని ఇంకా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుండి సహకారం అందించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జితేంధర్, బండ సుమ రమణారెడ్డి, కాసర్ల ఆనంద్ మరియ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.




# సూర్య

www.suryaa.com

జగిత్యాల

శుక్రవారం 21 జూన్ 2024




# జిల్లా పోలీసులు అంకితభావంతో పనిచేశారు

**- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ - సన్ ప్రీత్ సింగ్ కి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది**

**సూర్య జగిత్యాల ప్రతినిధి: 03**

జగిత్యాల జిల్లా పోలీసులు అంకితభావంతో క్రమశిక్షణతో విధులు నిర్వహించారని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. జగిత్యాల ఎస్పి గా విధులు నిర్వహించిన సన్ ప్రీత్ సింగ్ బదిలీ పై సూర్యాపేట జిల్లాకు వెళ్తున్న సందర్భంగా జిల్లా పోలీసు అధికారులు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్పికి పోలీస్ అధికారులు వినూత్నంగా రీతిలో వీడ్కోలు పలికారు.జిల్లాలకు చెందిన పోలీసు ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొని పుష్పగుచ్చాలు అందించారు. ఈ సందర్భంగా సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల కోసం రాజీపడకుండా తనతో పాటు అంకితభావంతో సమిష్టిగా కృషి చేసినందుకు పేరు పేరునా హెూం గార్డ్ ఆఫీసర్స్ నుండి ఉన్నత అధికారుల వరకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.. ఎన్నికల



సమయంలో ఎలాంటి చిన్న అవాంఛనియ సంఘటనలు జరగకుండా, గొడవలు లేకుండా ప్రశాంతవాతావరణం లో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే విధంగా విధులు నిర్వహించిన అందరికీ అభినందనలు తెలిపారు. ప్రజలు సుఖశాంతులతో ఉండేందుకు తన వంతు పూర్తి స్థాయిలో బాధ్యత నిర్వహించానని అన్నారు. గడిచిన పది నెలల పాటు జిల్లాలో పని చేసే అవకాశం రావడం సంతోషాన్ని ఇచ్చిందని, సమర్థవంతంగా పనిచేసిన మధుర స్మృతులతో బదిలీ పై వెళ్లడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ అధికారులు ఉత్తమ సేవలందిస్తే గుర్తింపు పొందుతారని, పోలీస్ అధికారులు సిబ్బంది రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. అనంతరం ఎస్పి నీ పోలీస్ అధికారులు గజమాలతో సత్కరించి వాహనంలో ఎక్కించి అందరు పోలీసు అధికారులు వాహనాన్ని తాడుతో లాగుతూ ర్యాలీ గా ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు వినోద్ కుమార్ , భీమ్ రావు ,డిఎస్పి లు రవీంద్ర కుమార్, రఘు చంధర్, ఉమా మహేశ్వర రావు, డి సి ఆర్ బి, ఎస్ బి, సిసిఎస్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, నాగేశ్వర రావు, లక్ష్మీనారాయణ , రఫీక్ ఖాన్, సి.ఐ లు వేణుగోపాల్, రామ్ నరసింహారెడ్డి, రవి, సురేష్ , నవీన్, %=×% లు జనీమియ, వేణు, ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్మిట్ లేకుండా గ్రానైట్ రవాణా చేస్తే వాహనాలు సీజ్.

**- జిల్లా మైనింగ్ అధికారి జైసింగ్- గ్రానైట్ రవాణా వాహనాల తనిఖీ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



గ్రానైటు బ్లాక్ లను తరలించే వాహనాలు సరియైన ట్రాన్స్ పోర్ట్ పర్మిట్లు లేకుండా ప్రయాణిస్తే వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని జిల్లా మైనింగ్ అధికారి జై సింగ్ అన్నారు. సాధారణ తనిఖీల్లో భాగంగా గురువారం పలు మైనింగ్ బ్లాక్ లను తరలిస్తున్న భారీ వాహనాలను నిలిపి గ్రానైట్ క్వారీల నుండి జారీ చేసిన పర్మిట్లను తనిఖీ చేశారు. పర్మిట్ల లోని పలు లోపాలను గుర్తించిన ఆయన మరోసారి ఇటువంటి తప్పులు జరగకుండా సరైన విధానంలో పర్మిట్లను జారీ చేయాలని ఆదేశించారు.

## చిన్నారులను తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలి

**-16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి**

**సూర్య -కోరుట్ల**



చిన్నారులను తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని వార్డు కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి కోరారు . గురువారం జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా కోరుట్ల పట్టణంలోని 16 వ వార్డులో వార్డు కౌన్సిలర్ చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రలను వేశారు.ఈ సందర్భంగా 16 వార్డు కౌన్సిలర్ బలిజ పద్మరాజారెడ్డి మాట్లాడుతూ చిన్నారుల శరీరంలో బ్యాక్టీరియా దురద రాకుండా, అదే విధంగా కడుపు ఉబ్బసం రాకుండా, నట్టల నివారణ కొరకు ముందు జాగ్రత్త గా ఆల్బెండజైబుల్ టాబ్లెట్లు వేయడం జరుగుతుంది అనిప్రతి ఒక్కరు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ప్రభ, రత్నప్రభ, ఆశా వర్కర్ కంబ రాధిక, అంగన్వాడి ఆయా తిప్పిరి రాజనర్సు, చిన్నారుల తల్లిదండ్రులు, చిన్నారులు తదితరులు ఉన్నారు.

## నకిలీ మందులు అమ్మితే చర్యలు తప్పవు

**- జిల్లా వ్యవసాయ అధికారిని వాణి**

**సూర్య ధర్మపురి:**



నకిలీ మందులు అమ్మితే చర్యలు తప్పవని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారిని వాణి అన్నారు. గురువారం ధర్మపురి మండల కేంద్రంలో ఆమె పర్యటించారు. క్షేత్రస్థాయిలో పంటల వివరాలు తెలుసుకొని వాటిని నమోదు చేసుకొన్నారు. ధర్మపురి మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నకిలీ మందులు గాని, విత్తనాలు గాని అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని షాపు యజమానులను హెచ్చరించారు. వారితో ధర్మపురి క్లస్టర్ ఏఈఓ నవ్య పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన బిసి సంఘం నాయకులు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా నూతన కలెక్టర్ గా భాద్యతలు స్వీకరించిన బుడిమజ్జి సత్యప్రసాద్ ను జగిత్యాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు గురువారం కలెక్టర్ చాంబర్ లో కలిశారు. ఈ సందర్భంగా పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, సంయుక్త రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అలిశెట్టి ఈశ్వరయ్య, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీకూరి శ్రీహరి, బి.సి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుంటి గంగారాం, బిసి సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కోఆర్డినేటర్ హృషికేష్, తిరుపురం శ్రవణ్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పైడిమడుగులో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

**సూర్య -కోరుట్ల**

మండలంలోని పైడిమడుగు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం ను కోరుట్ల శాసనసభ్యులు డాక్టర్ కే సంజయ్ కుమార్ , జగిత్యాల జిల్లా డి ఎం హెచ్ ఓ డాక్టర్ సమియోద్దిన్ ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమం కు సంబంధించి నులిపురుగుల వ్యాప్తి వాటి వల్ల కలిగే నష్టాలను, తీసుకోవలసిన నివారణ మార్గాలను పాఠశాల విద్యార్థులందరికీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సమీనా తబస్సుమ్, హరినాయక్, మురళి, ధనుంజయ్ లు అవగాహన కల్పించారు. విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్లను శాసనసభ్యులు మెడికల్ ఆఫీసర్లు అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరు మల్ల ఆనంద్ ,పాఠశాల ఉపాధ్యాయులు ,ఎంపీపీ తోట నారాయణ ,పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ మాధురి గోపాల్, ఏఎన్ఎం, ఎంఎల్ హెచ్పి ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టరు కు పూల మొక్కను అందజేసిన మార్క్ ఫెడ్ మాజీ అధ్యక్షుడు

**సూర్య - కథలాపూర్**



జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ను మార్క్ ఫెడ్ మాజీ అధ్యక్షుడు,భారాస పార్టీ ప్రధాన కార్యదర్శి లోక బాపు రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.నూతనంగా పదవి భాద్యతలు చేపట్టిన జగిత్యాల జిల్లా కలెక్టరును గురువారం కలెక్టరు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన వెంట మండల మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు వర్దినేని నాగేశ్వర్ రావు తదితరులు ఉన్నారు.

## ఏకల్ అభియాన్ పాఠశాలల కు దాతలు సహకరం అందిచాలి

**- జగిత్యాల కార్యలయ ప్రముక్ నిలిమ**

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఏకాల్ అభియాన్ పాఠశాలల కు దాతలు సహకరం అందిచాలని జగిత్యాల కార్యలయ ప్రముక్ నిలిమ అన్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో గురువారం మహిళలను, ప్రము ఖులను కలిసి పాఠశాల ల కు విరాళం అందచేయాలన్నారు. ఈసందర్భంగా జగిత్యాల కార్యలయ ప్రముక్ నిలిమ మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం జరిగే వరంగల్ జిల్లా హన్మకొండ లో జరిగే హిందు ధర్మ పరిరక్షణ సమావేశం కు మహిళలు, అయా గ్రామల హిందూ బంధువులు హాజరుకావాలని కోరారు. అనతరం సమావేశ కరపత్రాలు అందచేశారు. ఈకార్యక్రమంలో అంచల్ అభియాన్ ప్రముఖ్ భుమరెడ్డి,మెట్ పల్లి డివిజన్ సంచ్ ప్రముఖ్ స్రవంతి, వేములకుర్తి గ్రామ మాతజీ సందుపట్ల తనుజ,నాయకులు కోటగిరి వెంకటస్వామి, అంకతి శ్రీలక్ష్మీ, సందుపట్ల మాలవిక,సందుపట్ల రమదేవి పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని కలిసిన ఎస్పీ

**సూర్య జగిత్యాల**



ఇటీవల బదిలీల్లో భాగంగా జగిత్యాల జిల్లా ఎస్పీగా నియమితులైన అశోక్ కుమార్ గురువారం జిల్లా జడ్జి నీలిమను జగిత్యాల కోర్టులోని జడ్జి చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లా జడ్జికి పూల బొకే అందించగా వారు ఎస్పి కి శుభాకాంక్షలు తెలిపారు

## కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహా ఆవిష్కరణ

**సూర్య మల్లాపూర్**

మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మలి దశ తెలంగాణ ఉద్యమంలో ఉద్యమనేత కేసీఆర్ కు కొండా లక్ష్మణ్ బాపూజీ అండగా వున్నారని గుర్తు చేస్తూ మల్లాపూర్ మండల పద్మశాలీ లకు అండగా వుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘ జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, మండల అధ్యక్షుడు అయ్యోరి దశరథం, గౌరవ అధ్యక్షుడు సిరిపురం రవీందర్, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ సరోజన ఆదిరెడ్డి, ఎంపీటీసీ ఆకుతోట రాజేష్, మరిపెల్లి మల్లయ్య సత్తమ్మ, సాంబారి ప్రభాకర్, రాపెల్లి సురేష్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు చాట్ల గణేష్, గుంటుక విష్ణు, రుద్ర లక్ష్మీరాజం, సాంబారి శంకర్, గడ్డం మధు, మండల పద్మశాలి ప్రచార కార్యదర్శి మోర సతీష్, గొల్లవత్తిని విజయ్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు పోతు గోపి, మల్లాపూర్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు సిరిపురం వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నులిపురుగుల నివారణకు మాత్రలు వేసుకోవాలి

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మందులు వేసుకొని నులిపురుగుల నుండి రక్షణ పొందాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు. గురువారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని ప్రగతి నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు ) లో నిర్వహించిన నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డితో కలిసి పాల్గొని మందుల పంపిణీని కార్యక్రమాన్ని ప్రారంభించి, పాఠశాలలో చదివే విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నులి పురుగులు మన శరీరంలో ఉండటం వల్ల మనం తీసుకునే ఆహారంలో పోషకాలను గ్రహిస్తాయని, దీని వల్ల అనీమియా, రక్త స్రావం, ఎదుగుదల సరిగా లేకపోవడం జరుగుతాయని, వీటి నివారణకు తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మందులు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని



1 నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్న 2,27,251 మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మందులు అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. నులి పురుగుల నివారణ కోసం జిల్లాలో బఫర్ స్టాక్ తో కలిపి మొత్తం 2,49,976 ఆల్బెండజోల్ మాత్రలు సిద్ధం చేశామని ఆమె పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్ వాడి కేంద్రాలలో, ప్రభుత్వ, ప్రభుత్వేతర పాఠశాలలో, జూనియర్ కళాశాలలో, సాంకేతిక కళాశాలలో మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. నేడు నులి పురుగుల నివారణ మాత్రలు తీసుకొని విద్యార్థులకు జూన్ 27న మరో మారు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మందులను తీసుకోవాలని అన్నారు. పిల్లలు చిన్నతనం నుంచే వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఇంటిలో ఉన్న కుటుంబ సభ్యులందరికీ వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని మున్సిపల్ చైర్ పర్సన్ కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమీషనర్ వెంకటేష్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి రంగారెడ్డి, జిల్లా మైనార్టీ అధికారి మేరాజ్ మహ్మద్, ఎం ఈ ఓ సురేందర్, పాఠశాల హెడ్మాస్టర్ టి.అరుణ, మెడికల్ ఆఫీసర్ పిహెచ్ సి రాఘవపూర్ డాక్టర్ మమత, ఎమ్ ఎల్ హెచ్ పి పెద్దపల్లి డాక్టర్ కీర్తన, ఏఎన్ఎం పి.సునీత, ఆశ వర్కర్ ఎ.జ్యోతి, సంబంధిత అధికారులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పుట్ట మధు మాటలు అర్థరహితం

**సూర్య మంథని**



కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ లైంగిక దాడిని పుట్ట మధు రాజకీయంగా వాడుకొని మంత్రి శ్రీధర్ బాబు, శీను బాబుల పై ఆరోపణ చేయడం అర్థరహితమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆయిల్ ప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్ అన్నారు. గురువారం మంథని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లా పరిషత్ జడ్పీ చైర్మన్ పుట్ట మధు మంత్రి శ్రీధర్ బాబు శీను బాబులపై చేసినటువంటి ఆరోపణలు నిరూపించాలని లేదంటే రాజకీయ సన్యాసం తీసుకోవాలని వారు సవాల్ విసిరారు. ఆరోపణలు ఉన్నటువంటి భవాని సేను మంథని నియోజక వర్గానికి రెండో ఎస్సైగా తీసుకువచ్చింది పుట్ట మధు అని ఈ లైంగిక ఘటనకు నైతిక బాధ్యత పుట్ట మధు వహించాలని వారన్నారు. 2014 తర్వాత పుట్ట మధు మంథని లో అనేక అరాచకాలకు పాల్పడ్డాడని రామయ్య పల్లె గ్రామానికి చెందిన శీలం రంగయ్య లాక్ అప్ డెత్ అయితే పోలీసులకు వత్తాసు పల్లికాడని మంథని మధు హత్య కేసులో ఆధారాలు చెరిపి వేసే ప్రయత్నం చేశాడని వారు ఆరోపించారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కాళేశ్వరానికి ఒక్క రూపాయి కూడా నిధులు తీసుకు రాలేదని మంథని ముత్తారం ఓడేడ్ బ్రిడ్జి నిర్మాణం చేయలేదని టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఓడేడు నాసిరకం పనులతో నిర్మించడం వల్ల నిర్మాణ దశలోనే గాలివానకు కుప్పకూలిపోయిందని వారు ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడి కాళేశ్వరం ప్రాజెక్టు యొక్క ఖ్యాతిని మస్కబార్చిన ఘనత టిఆర్ఎస్ పార్టీ కాదా అని వారు ప్రశ్నించారు. పుట్ట మధును మంత్రి నియోజకవర్గం ప్రజలు మరిచిపోయారని మరోసారి ఈ చౌకబారు ఆరోపాణలు చేస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వద్నాల శ్రీనివాస్, నూకల బానయ్య, మంథని సత్యం, కుడుదుల వెంకన్న, జనగామ నర్సింగరావు, సింగిల్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, హాజీమ్ ఖాన్, గోటిగారి కిషన్, మద్దెల రాజయ్య, ఆర్ల నాగరాజు, ఆరేళ్ల కిరణ్ గౌడ్, కాజీపేట బాబు, రోడ్డ రాజేశ్వర్, గొల్లపల్లి శ్రీనివాస్, ఎరుకల సురేష్, ఆర్లనారాయణ తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న ఎమ్మెల్యే కుటుంబం

- ముడుపులు తీసుకుని పోస్టింగ్‌లు ఇస్తున్న మంత్రి సోదరుడు
- ప్రసిద్ధి పుణ్య క్షేత్రానికి మాయనీ మచ్చగా ఎస్ఐ వ్యవహారం
- కాళేశ్వరం ఎస్ఐ దురాఘాతానికి మంత్రి బాధ్యత వహించాలే
- పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్

**సూర్య మంథని**



నాటి నుంచి నేటి వరకు పోలీస్ వ్యవస్థలను మంథని ఎమ్మెల్యే కుటుంబం భ్రష్టుపట్టిస్తోందని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ విమర్శించారు. మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్యే మంత్రి తండ్రి ఆనాడు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్పీని తన మాట వినలేదని ఇక్కడి నుంచి మరోచోటికి ట్రాన్స్ఫర్ చేయించారని అన్నారు. తమ మాట వింటూ కాంగ్రెస్ కండువా కప్పుకునే పోలీస్ అధికారులకు మాత్రమే ఇక్కడ పోస్టింగ్‌లు ఇచ్చే వారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంథని నియోజకవర్గంలోని మహాదేవ్‌పూర్ మండలం కాళేశ్వరం పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ పోస్టింగ్‌కు మంత్రి సోదరుడు ముడుపులు తీసుకుని ప్రస్తుత ఎస్ఐకి పోస్టింగ్ ఇప్పించారని అన్నారు. ఇలా ఎమ్మెల్యే సోదరుడు తమకు నచ్చిన వారికి ఇక్కడ పోస్టింగ్‌లు ఇప్పించి తనపై కుట్రలు చేస్తున్నారని, గతంలో ఇక్కడ పని చేసిన సీఐకి ఏసీపీగా పోస్టింగ్ ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే ప్రఖ్యాతిగాంచిన కాళేశ్వర ముక్తీశ్వర స్వామి సన్నిదిలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఓ మహిళాకానిస్టేబుల్‌పై అఘాయిత్యానికి పాల్పడటం ప్రతి ఒక్కరు ఖండించాలని, ఈ వ్యవహారం కాళేశ్వర క్షేత్రానికే మాయని మచ్చగా మిగిలిపోతుందన్నారు. గతంలో ఆసిఫాబాద్ జిల్లాలో ఎస్ఐ వ్యవహారంపై తమ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకనే సదరు ఎస్ఐకి కాళేశ్వరంలో పోస్టింగ్ ఇప్పించారన్నారు. కాళేశ్వరం ఎస్ఐ మంత్రిసోదరుడికి సన్నిహితుడని పదేపదే చెప్పేవాడని, వారి అండదండలతోనే అఘాయిత్యాలు, ఆరాచకాలకు పాల్పడ్డాడని అన్నారు. నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్‌లు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలుగా మారుతున్నాయని, ఇటీవల మహాదేవ పూర్ పోలీస్‌స్టేషన్‌లోనే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ జెడ్పీటీసీ భర్త డాన్స్‌లు చేయడం ఇందుకు నిదర్శనమన్నారు. కాలేశ్వరం ఎస్సై చేసిన ఘటనకు మంత్రి శ్రీధర్ బాబు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# విద్యారంగ సమస్యల పరిష్కారమే ఏఐఎస్ఎఫ్ ధ్యేయం

## -ఏఐఎస్ఎఫ్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కల్వల శ్రీకాంత్ స్టాలిన్, రేణుకుంట్ల ప్రీతం

**సూర్య-పెద్దపల్లి రూరల**



పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారమే ఏఐఎస్ఎఫ్ ధ్యేయమని ఏఐఎస్ఎఫ్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు కల్వల శ్రీకాంత్ స్టాలిన్,రేణుకుంట్ల ప్రీతం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యా పాఠాలు బోధించడానికి సరిపడు ఉపాధ్యాయులు లేరని, త్రాగునీరు, మూత్రశాలలు ,మరుగుదొడ్లు లేని పరిస్థితి ఉందని వారన్నారు. ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజుల పేరిట విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఆర్థిక దోపిడీ చేస్తున్నారని, ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు ఫీజుల పేరిట విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తే ఏఐఎస్ఎఫ్ ని సంప్రదించాలని వారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పాఠశాలలపై విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని వారన్నారు. విద్యార్థులకు అండగా ఏఐఎస్ఎఫ్ జెండా ఉంటదని , విద్యార్థుల సమస్యల పరిష్కారమే ఏఐఎస్ఎఫ్ అంతిమ లక్ష్యమని వారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కనుకుంట్ల సుమన్, కోశాధికారి ఎల్కపల్లి సురేష్, విజయ్,సాగర్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్జీ-3 జీ.ఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలను స్వీకరించిన కోయ శ్రీహర్షను గురువారం ఆర్జీ-3 ఏరియా జీఎం నరేంద్ర సుధాకర రావు మర్యాద పూర్వకంగా కలిసారు. ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ రామగుండం-3 ఏరియా బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వారికి తెలియజేశారు. ఏరియాలోని వివిధ గనుల విస్తరణలో భాగంగా భూసేకరణ కోసం సహాయ సహకారాలను అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎస్టేట్స్ అధికారి కనవెన ఐలయ్య పాల్గొన్నారు.

# భూసార పరీక్షలపై రైతులకు అవగాహనజ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో గురువారం జిల్లా వ్యవసాయశాఖ ఆదేశాల మేరకు ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ కంపెనీ సహాయ సహకారాలతో భూసార పరీక్షలపై కొత్తపల్లి రైతువేదికలో మట్టి నమూనా సేకరణ, వాటి ఫలితాలు భూసారపరీక్షల కార్డ్స్ వాటికి అనుగుణంగా రైతులు ఎరువులవాడకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అలివేణి ఏఈవో కల్పన, ఎరిస్ కంపెనీ డెవలప్మెంట్ ఆఫీసర్ సుధాకర్, మునీందర్, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయాల తనిఖీ సమయంలో జిల్లా కలెక్టర్ ఉద్యోగుల విధులకు సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టరేట్ ఇన్ వార్డు, ఔట్ వార్డు పరిశీలించి, రిజిస్టర్ లను తనిఖీ చేశారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ కు వచ్చే ప్రతి దరఖాస్తుకు సంబంధించి పక్కాగా రికార్డు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత గడువులోగా పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి

**– దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన మేర అదనపు బృందాలు ఏర్పాటు...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



నిర్దేశిత గడువులోగా పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెండింగ్ ధరణి దరఖాస్తులపై అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సమీక్షించారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారం అంశంపై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి మండలంలో పెండింగ్ ఉన్న సమస్యలు, వాటికి గల కారణాలు, పరిష్కరించేందుకు సిద్ధం చేసుకున్న ప్రణాళిక వివరాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్దేశిత గడువులోగా పెండింగ్ ధరణి దరఖాస్తులను తప్పనిసరిగా పరిష్కరించాలని, అదే సమయంలో ఎక్కడ పొరపాటు కాకుండా జాగ్రత్త వహించాలని, మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులకు అనుగుణంగా బృందాలను ఏర్పాటు చేసుకొని ప్రణాళిక ప్రకారం దరఖాస్తులు పరిష్కరించాలని కలెక్టర్ తహసిల్దార్లను ఆదేశించారు. కొన్ని మండలాలలో అధికంగా ధరణి దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర సిబ్బందిని నియమించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పెండింగ్ తక్కువగా ఉన్న మండలాలు వారి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న తహసిల్దార్ కార్యాలయాల్లో పెండింగ్ ధరణి దరఖాస్తుల గడువులోగా పరిష్కరించేందుకు అవసరమైన వివిధ సిబ్బందిని తాత్కాలిక ప్రాతిపదికన నియమించుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూములకు ధరణిలో పూర్తిస్థాయి సంరక్షణ కలిగించేలా ప్రొహిబిటెడ్ జాబితాలో నమోదు చేయాలని అన్నారు. మండలాలలో ఇకనుంచి ఎక్కడ అక్రమ ఇసుక రవాణా జరగడానికి వీలులేదని, దీనిని అరికట్టేందుకు తహసీల్దారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. నకిలీ విత్తనాలు విక్రయాలపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి. గంగయ్య, వి హనుమా నాయక్, తహసిల్దార్లు డిప్యూటీ తాసిల్దారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

**– ఆర్టీసీ ఆర్ఎం కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు...**

**సూర్య చిగురుమామిడి...**



చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాలకు ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలని కోరుతూ మండల కాంగ్రెస్ నాయకులు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుచరితను కలిసి విన్నవించారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి చిటమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చీల లక్ష్మా రెడ్డిలు మండలంలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు, మాడల్ స్కూల్ పిల్లలకు రవాణా సౌకర్యం మెరుగు పర్చాలని కోరగా ఆర్ యం, డిప్యూటీ ఆర్ యం భూపతి రెడ్డి సానుకూలంగా స్పందించారు. హుస్నాబాద్ నుండి చిగురుమామిడి, చిన్న ముల్కనూర్, ఇందుర్తి మీదుగా హైద్రాబాద్ వరకు, హుస్నాబాద్ నుండి కరీంనగర్ వయా పీచుపల్లి, మాడల్ స్కూల్ బస్ గాగిరెడ్డి పల్లి నుండి లంబాడి పల్లె మీదుగా, హుస్నాబాద్ నుండి సుందర గిరి, ఇందుర్తి, ముదిమాణిక్యం, రామంచ ముల్కనూర్ మీదుగా కరీంనగర్, కరీంనగర్ నుండి కోహెడ వెళ్లే బస్ రామంచ మీదుగా పునరుద్ధరించాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో రెండు రూట్లలో తక్షణమే బస్ సర్వీస్ కలిపిస్తామని, కొత్త బస్సులు రాగానే మిగతా రూట్లలో సౌకర్యం కలిపిస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి చొరవ చూపి బస్ సౌకర్యం కల్పించడం పట్ల కాంగ్రెస్ నాయకులు ధన్యవాదములు తెలిపారు.

## చొప్పదండిలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య, చొప్పదండి**



ఏ ఐ సి సి మాజీ అధ్యక్షులు, ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు చొప్పదండి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న సేవలు వెల కట్టలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజా భూమారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ మానస గంగయ్య గౌడ్,పట్టణ మహిళా అధ్యక్షురాలు గుంటి స్వరూప, బి సి సెల్ ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కదారి శంకర్,గుర్రం రాజేందర్ రెడ్డి,మండల్ ఉపాధ్యక్షులు సంబోజి సునీల్,కనుమల రాజశేఖర్, మునిగాల చందు గౌడ్,మునగాల సుధాకర్ గౌడ్,బొడిగ తిరుపతి గౌడ్, గోస్కుల కొమరయ్య, నిజానపురం చందు,కొత్తూరు మహేష్, నెట్టు వేణు, నూనె శేఖర్,దుస కైలాసం, ఆకుల సురేష్,సత్తూ శ్రీనివాస్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కేంద్రమంత్రి బండి సంజయ్ హుజురాబాద్‌కు రాక

**సూర్య, హుజురాబాద్**

కేంద్ర హెూం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈనెల 21వ తేదీ శుక్రవారం రోజున హుజురాబాద్ పట్టణానికి వస్తున్నట్లు బిజెపి పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు తెలిపారు. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన హుజురాబాద్ నియోజకవర్గం హుజురాబాద్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు.

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య రామడుగు/కరీంనగర్ ప్రతినిధి**



ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం యొక్క 17వ విడతను భారత ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. పీఎం కిసాన్ యోజన కింద 9.26 కోట్ల మంది రైతుల ఖాతాలకు ?20,000 కోట్లకు పైగా నగదు బదిలీ చేసిన సందర్భంగా రామడుగు మండల కేంద్రంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సింగసాని మల్లేశం ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్రమోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పూరెల్ల శ్రీకాంత్ గౌడ్, BJYM జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రాం, మండల ఉపాధ్యక్షులు కారుపకల అంజిబాబు, BJYM మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్, కార్యదర్శి ఉత్తేమ్ కనుకరాజ్ ,ఐటీ సెల్ కన్వీనర్ మాడిశెట్టి జయంత్, అనుపురం శ్రీనివాస్,కలికోట శివకృష్ణ రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగు మందుల పంపిణీ

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో నులిపురుగుల నిర్మూలన మాత్రలు ఆల్బెండజోల్ గురువారం పంపిణీ చేశారు 48 ప్రభుత్వ పాఠశాలలు 60 అంగన్వాడీ కేంద్రాలు 16 ప్రైవేట్ పాఠశాలలు 1ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 4 ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఒకటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల రెండు ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో పిల్లలకు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో పంపిణీ చేయడం జరిగింది.ప్రభుత్వ బాలికలు ఉన్నత పాఠశాలలో మున్సిపల్ చైర్మన్ తక్కలపెల్లి రాజేశ్వరరావు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి లాంచనంగా కార్యక్రమం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్బెండజోల్ వేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి పిల్లలకు వివరించారు. కాకతీయ ఈ టెక్నో స్కూల్లో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి లాంచనంగా ప్రారంభించారు మాత్రలు వేసుకోకుండా ఉన్న పిల్లలకు ఈనెల 27 న వైద్య సిబ్బంది తిరిగి వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ చందన, బిందు, సంధ్యారాణి,మహెూన్నత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు మొలుగు ప్రణీత,కల్వల దీప్తి కిషన్ రెడ్డి, దిడ్డి రాము, గాజుల భాస్కర్ , శ్రీపతి నరేష్, బాలికలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ ,సూపర్వైజర్స్ రత్నకుమారి ,అరుణ స్వరూప , సదానందం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ 6వ తరగతిలో స్పాట్ అడ్మిషన్

**– ప్రిన్సిపాల్ ఎ. వేణుగోపాల్ రెడ్డి**

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని మోడల్ స్కూల్ లో 6వ తరగతిలో ఉన్న ఖాళీలు భర్తీ చేసేందుకు (నేడు) శుక్రవారం రోజున స్పాట్ అడ్మిషన్ నిర్వహించబడునని ప్రిన్సిపాల్ ఎ. వేణుగోపాల్ రెడ్డి గురువారం తెలిపారు. మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష వ్రాసిన విద్యార్థుల తల్లిదండ్రులు హాల్ టికెట్, ఆధార్ కార్డు తో హాజరుకాగలరని కోరారు. దీని తర్వాత మిగిలిన సీట్లు పరీక్ష రాయని విద్యార్థులకు ప్రత్యేక పరీక్ష నిర్వహించి భర్తీ చేయబడునని ఆయన తెలిపారు.

## మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య చిగురుమామిడి**



హుస్నాబాద్ లో ఈనెల 24న చేపట్టిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు గురువారం కోరారు. చిగురుమామిడి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రెడ్డి యాదగిరి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీనవెని రాకేష్ యాదవ్,హు స్నాబాద్ నియోజకవర్గ ఎన్ ఎస యు ఐ అధ్యక్షుడు సనత్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఈ నెల 24న హుస్నాబాద్ పట్టణంలోని తిరుమల గార్డెన్ లో హుస్నాబాద్ రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్వర్యంలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నిరుద్యోగ యువతి యువకులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో 60రకాల కంపెనీలు పాల్గొంటాయని 5వేల ఉద్యోగాల నియామకానికి సంబంధించి ఇంటర్వ్యూలు ఉంటాయని ఎవరి స్థాయిని బట్టి వారికి ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థి దశ నుండి నాయకునిగా ఎదిగిన మంత్రి విద్యార్థుల,యువకుల సమస్యలు తెల్సిన నాయకుడుగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని యువత నిరుద్యోగులుగా ఉండవద్దన్న లక్ష్యంతో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.మెగా జాబ్ మేళాకు హాజరయ్యే వారు ఉదయం 10గంటల లోపు తిరుమల గార్డెన్ కు చేరుకోవాలని,సంబందించిన సర్టిఫికెట్లను వెంట తెచ్చుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రెడ్డి యాదగిరి,యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని నరేష్,సోషల్ మీడియా మండల కన్వీనర్ బోయిని వేణుగోపాల్ , మండల యూత్ ఉపాధ్యక్షుడు గట్టు ప్రశాంత్, యూత్ ప్రధాన కార్యదర్శి జిల్లల రమేష్,ఎన్ ఎస్ యూఐ నాయకులు పచ్చిమట్ల అజయ్ ,గ్రామ అధ్యక్షుడు ఠాగూర్ రాణా ప్రతాప్ సింగ్,అంజి,సంజు, కుమార్,శీను,సురేష్, చందు,తదితరులు ఉన్నారు.

## అల్బెన్డజోల్ మాత్రల పంపిణీ

**సూర్య కరీంనగర్ ప్రతినిది**



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రైమరీ హెల్త్ సెంటర్ కొత్తపల్లి ఆధ్వర్యంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లి నందు పాఠశాల విద్యార్థులు 320 మందికి అల్బెన్డజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా PHC వైద్యురాలు DR మౌనిక ఇట్టి మాత్రలను వాడడం వల్ల కలుగు ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా హాజరైన కొత్తపల్లి మునిసిపల్ చైర్మన్ రుద్ర రాజు ప్రారంభించగా PHC వైద్యురాలు మౌనిక , ANM ఉమ, పాఠశాల మాజీ కో-ఆప్షన్ సభ్యులు భోగ సుదర్శన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్ సాధించిన విద్యార్థికి అభినందనలు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి ఇప్పనపెల్లి హరికిషన్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి డి. శ్రీ రుతిక్ ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్ సాధించగా పాఠశాల హెచ్ ఎం వైద్యుల రాజిరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ల్లో చదువుతున్న 8 వ తరగతి విద్యార్థులు ఎన్ ఎం ఎం ఎస్ స్కాలర్ షిప్ కు అర్హులని తెలిపారు. ఈ స్కాలర్ షిప్ ద్వారా 9వ తరగతి నుండి 12 వ తరగతి వరకు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు చొప్పున పొందుతారని పేర్కొన్నారు. భవిష్యత్ లో మరింత మంది ఎన్ ఎం ఎం ఎస్ స్కాలర్ షిప్ కు ఎంపికయ్యే విధంగా ప్రత్యేక అవగాహన తరగతులు కొనసాగిస్తామని తెలిపారు. అలాగే శ్రీ రుతిక్ కు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయురాలు కె. సమత ను, ఉపాధ్యాయ బృందాన్ని హెచ్ ఎం అభినందించారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేత

**సూర్య కరీంనగర్ టౌన్**



మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ స్కూల్లో చదువుకునే పిల్లలకి అవసరాల నిమిత్తం నోట్ బుక్స్ ఇవ్వడం జరిగింది. గురువారం దాత మాడ ధాత్రి రెడ్డి ప్రదీప్ రెడ్డి రేణుక వారి సహకారంతో చేయడం జరిగింది. మేము సైతం యువసేన ఫౌండేషన్ తరపున వారికి ధన్యవాదాలు తెలిపారు.

# పాఠశాల విద్యార్థులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన

- మహిళలు, యువతులు మౌనం వీడండి..
- నిర్భయంగా పోలీస్ లను సంప్రదించండి...

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం తడగొండ ప్రాథమిక పాఠశాలలో గురువారం గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన షీ టీం అధికారి ప్రమీల.విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని. ర్యాగింగ్, ఇవిటీజింగ్,పోక్సో,షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.మహిళలు చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. మహిళలపై జరుగు నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా



ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పోలీస్ శాఖ మహిళా భద్రతకు కొరకు జిల్లా వ్యాప్తంగా షి టీమ్స్ ఏర్పాటు చేసి ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలు, యువతులు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదని చెప్పారు. మహిళలు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని , ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు .ఎవరైనా ఆకతయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు షీ టీమ్ నంబర్ 87126 56425 డయల్ 100 కు సమాచారం ఇవ్వగలరు మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచడతాయని షి టీం అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఏఎన్ఎం వసంత, షీ టీం సభ్యులు, విద్యార్థినిలు పాల్గొన్న.రు.

## వ్యాధి నిరోధక శక్తికి, పిల్లల ఎదుగుదలకు నులిపురుగు మాత్రలు దోహదపడతాయి

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్
- నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ఆరోగ్య శాఖ అధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా వేములవాడ పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర,బాలికల,తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర,బాలికల,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం విద్యార్థులకు నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలను ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు.అనంతరం పాఠశాలలను తనిఖీ చేసి తన దృష్టికి వచ్చిన పలు సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు.విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఏమైనా సమస్యలు ఉంటే ఉపాధ్యాయులకు లేదా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలందరూ తప్పకుండా నులిపురుగుల నివారణ మాత్రలను వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని ఏటా రెండు సార్లు నిర్వహించడం జరుగుతుందన్నారు.శరీకకంగా బలంగా ఉన్నప్పుడే మనం చదువులో రాణించగలుగుతామన్నారు.నులిపురుగుల ద్వారా పిల్లల్లో శారీరక ఎదుగుదల ఉండక పోవడం,వ్యాధి నిరోధక శక్తి తగ్గతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పకుండా నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గురుకులలో నాణ్యమైన విద్యను విద్యను అందిస్తున్నామన్నారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావలన్నారు.పాఠశాల విద్యార్థులుకు విద్యార్థి వయసు మళ్ళీ రాదని ,తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉండి పుస్తకాల్లో పురుగుల వలె కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో ఎదగాలని అన్నారు.గతంలో చాలామంది విద్యార్థులు పదవ తరగతి ,ఇంటర్ తర్వాత పై చదవులు చదువుకోలేక బొంబాయి, దుబాయ్ వంటి ప్రాంతాలకు వెళ్లేవారని, కానీ వైఎస్ రాజశేఖర్ రెడ్డ ఫీజు రీయంబర్స్మెంట్ పథకాన్ని ప్రారంభించి ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను ప్రయివేటు పాఠశాలకు దీటుగా బలోపేతం చేస్తున్నామన్నారు.రాష్ట్ర చరిత్రలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రయివేటు పాఠశాలకు దీటుగా ఉంటారని రవీంద్రభారతిలో గత సంవత్సరం పదవ తరగతిలో 10/10 సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారని గుర్తు చేశారు.వేములవాడ పరిధిలో ఎంతమంది విద్యార్థులు పదవ తరగతిలో 10/10 సాధించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్వర్యంలో ఘనంగా సన్మానిస్తానని హామీ ఇచ్చారు.పదవ తరగతి విద్యార్థులు 10/10 సాధించి వేములవాడ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండే విధంగా ఉండాలన్నారు. విద్యార్థులకు తన వంతు ప్రోత్సాహకం,సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ సుమన్ మోహన్,ఆర్డీఓ రాజేశ్వర్ ,మున్సిపల్ కమీషనర్ అవినాష్,పట్టణ సిఐ వీర ప్రసాద్,మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్,ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ లు,కౌన్సిలర్లు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగులను నివారిద్దాం

- జడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి

**సూర్య సిరిసిల్ల టౌన్**



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భా గంగా సిరిసిల్ల పట్టణంలోని గీతానగర్ పాఠశాల లో నిర్వహించిన నులిపురుగుల నివారణ దినోత్సవానికి జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి ముఖ్య అతిదులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 19 సంవత్సరాల లోపు పిల్లలకు నులి పురుగు నివారణ మాత్రలు వేసి నులి పురుగులను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని,ఆల్బెండొజల్ మాత్రలు ఎటువంటి హానీ జరగదని,ప్రతి ఆరు నెలలకు ఒకసారి పిల్లలకు ఆల్బెండొజల్ మాత్ర వేయడం వల్ల కడుపులో పెరిగే నట్టలను పూర్తిస్థాయిలో నివారించే అవకాశం ఉంటుందన్నారు.ఈ మాత్రల వల్ల పిల్లల్లో వచ్చే రక్తహీనత,పోషకాహార లోపం,ఆకలి లేకపోవడం, బలహీనత,బరువు తగ్గడం,కడుపునొప్పి ఇలాంటి వాటిని నివారించవచని అన్నారు.ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు ప్రతి పిల్లలకి మాత్ర వేసేలా అధికారులు, తల్లిదండ్రులు చూడాల్సిన బాధ్యత ఉందన్నారు.తల్లిదండ్రులు వారి పిల్లలకు తప్పనిసరిగా మాత్ర వేయించాలని,పిల్లలు ఆరుబయట మట్టి కాళ్ళతో ఆడుకోవడం,మట్టిలో ఆడి చేతులు కడుక్కోకుండా భోజనం చేయడం, పరిసరాలను అపరిశుభ్రంగా ఉంచడం వల్ల నులిపురుగులు తయారవుతా యని అన్నారు. మాత్రలు పిల్లలకు వేయడం వల్ల రక్తహీనతతో బాధపడే అవకాశం ఉండదన్నారు. అనంతరం జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండా అరుణ,మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా విద్యార్థులకు మాత్రలను వేశారు.ఈ కార్యక్రమంలో డిఈఓ రమేష్ కుమార్,డిప్యూటీ డిఎం డిఓ రజిత,మున్సిపల్ కమిషనర్ లావణ్య,ప్రోగ్రాం ఆఫీసర్ నహీమా,సిడిపిఓ అలేఖ్య,డాక్టర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిసిన రాజన్న ఆలయ ఈ.ఓ.రామకృష్ణ

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో గురు వారం రాజన్న ఆలయ ఈ. ఓ రామకృష్ణ మర్యాదపూర్వ కంగా కలిసి, రాజన్న కండువా కప్పి, స్వామివారి లడ్డూ ప్రసాదం అందజేశారు.

## ఆలయ ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో బండి సంజయ్ కి ఘన సన్మానం

- తొలిసారిగా రాజన్నాలయానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హోదాలో విచ్చేసిన నేపథ్యంలో....

**సూర్య, వేములవాడ**



కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తొలిసారిగా వేములవాడ రాజ న్న ఆలయానికి కేంద్ర మంత్రి హోదాలో రాజన్న ను దర్శిం చుకునేందుకు విచ్చేసిన సందర్భంగా రాజన్న అలయ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు సీరిగిరి శ్రీరాములు, ఎడ్ల శివ శాలువాతో సత్కరించి అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీపీ పడిగల మానస రాజు

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశా లలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్క రించుకొని విద్యార్థినీ విద్యార్థు లకు నులిపురుగుల నివారణ మాత్రలు అందించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ పడిగల మానస మాట్లాడుతూ ప్రతి ఆరు నెలల కు ఒకసారి ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ రజిత, తంగళ్ళపల్లి PHC డాక్టర్ స్నేహ, సిరిసిల్ల ఫాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ నారాయణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం,వైద్య సిబ్బంది జ్యోతి, మానస తదితరులు పాల్గొన్నారు

## అమ్మవారి శుభాశీస్సులుఅందరిపై ఉండాలి

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్
- దుర్గమ్మ బోనాల మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేము లవాడ పట్టణంలోని 14 వార్డు, న్యూ అర్బన్ కాలనీ లో గోత్రాల సంఘం వారి అధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గమ్మ బోనాల మహోత్స వంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ నేపథ్యంలో అమ్మవారిని దర్శించు కొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు ప్రజలు పాడిపంటలతో ఆనందంగా ఉండాలని వేడుకొన్నారు. వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్,నాయకులు చిలుక రమేష్,కూరగాయల కొమరయ్య,కనికరపు రాకేష్, తుమ్ మధు,నామాల లక్ష్మీరాజం, గూడూరి మధు, పుల్కం రాజు,అన్నారం శ్రీనివాస్,అంబాటి చందు, అబ్రహం,తదితరులు ఉన్నారు.

## పిల్లలందరికి ఆల్బెండజోల్ టాబ్లెట్స్ పంపిణీ

**సూర్య బోయినపల్లి**



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా బోయిన్పల్లి మండలం తడగొండ ప్రాథమిక పాఠశాల పిల్లల కు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ అందించరు. 1,వ సంవత్సరం నుండి19 సంవత్సరాల పిల్లలందరూ ఆల్బెండజోల్ టాబ్లె ట్స్ తీసుకోవాలని తెలిపినారు. నులిపురుగుల వల్ల పిల్లలకు రక్తహీనత, పోషకాహార లోపం ఏర్పడుతుంది. అంతేకాకుండా పిల్లలలో పెరుగుదల లోపించడం, కడుపునొప్పి, డయేరియా వంటి లక్షణాలు ఈ నులిపురుగుల వల్ల ఏర్పడతాయి. కావున తల్లి దండ్రులందరూ పిల్లలకు ఈ ఆల్బెండజోడు టాబ్లెట్స్ వేయించాలని కోరినారు.ఎవరైనా అనివార్య కారణాలవల్ల తీసుకొన నిచో మళ్ళీ 27వ తారీకు రోజు పొందవచ్చని తెలిపినారు. స్పెషల్ ఆఫీసర్ రమేష్, ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, ఏఎన్ఎం వసంత, సెక్రటరీ మల్లేష్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ రాజమణి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూసేకరణ పనులు వేగవంతం చేయండి

## -కరీంనగర్- జగిత్యాల జాతీయ రహదారి పనులు వెంటనే ప్రారంభించండి
## - కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారి పనులు మరింత వేగవంతం చేయండి
## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - జాతీయ రహదారి పనుల ప్రగతిపై సమీక్ష

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్-జగిత్యాల జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి పనులు వెంటనే ప్రారంభించాలని సూచించారు. గురువారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ హాల్లో జాతీయ రహదారి నిర్మాణ పనుల ప్రగతిపై జిల్లా కలెక్టర్ నేషనల్ హైవే అథారిటీ అధికారులు, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పనుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్-జగిత్యాల జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా భూసేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి జాప్యం లేకుండా భూసేకరణ వేగవంతం చేయాలని పేర్కొన్నారు. వెంటనే రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. దీనిపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక శ్రద్ధ పెట్టారని, అధిక ప్రాధాన్యతతో ఈ పనులపై అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. అదే విధంగా కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారి నిర్మాణ పనులు మరింత స్పీడప్ చేయాలని పేర్కొన్నారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే అధికారులు సమన్వయంతో వాటిని పరిష్కరించాలని తెలిపారు. పెండింగ్లో ఉన్న పరిహారాన్ని వెంట వెంటనే భూనిర్వాసితులకు అందించాలని సూచించారు. జాప్యం చేయవద్దని చెప్పారు. ప్రత్యేక దృష్టిసారించి అధికారులు ఈ విషయంలో ముందుకు సాగాలని పేర్కొన్నారు. పనుల నాణ్యత విషయంలోనూ రాజీ పడవద్దని, వేగవంతంగా సాగేలా ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. భూ సేకరణతో పాటు రహదారి నిర్మాణ పనుల విషయంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని పేర్కొన్నారు. అన్ని వివరాలను జిల్లా కలెక్టర్ సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, నేషనల్ హైవే అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాధవి, ఆర్డీవో కే మహేశ్వర్, జిల్లా ఆటవీ శాఖ అధికారి బాలామణి, నేషనల్ హైవే అథారిటీ టెక్ మేనేజర్ లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న పాఠశాల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**05 సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెండింగ్ లో ఉన్న పాఠశాల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి, పాఠశాల ఏకరూప దుస్తుల కుట్టు పనుల, తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న 535 ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేసి 453 పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేసామని అధికారులు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు పూర్తి చేసిన 453 పాఠశాలలను ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి చేసిన పనుల నాణ్యతను తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని కలెక్టర్ సూచించారు. త్వరగా పనులు పూర్తి కావాలని, ఎక్కడైనా చివరి పనులు పెండింగ్ లో ఉన్నాయా అని పరిశీలించాలని, అదే సమయంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులను ఎంబీ రికార్డులలో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో అభివృద్ధి పనులు పూర్తయినట్లు ఎంపీడీవోలు సర్టిఫికెట్ జారీ చేసిన తర్వాత పెండింగ్ బిల్లులు చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పెండింగ్ లో ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అభివృద్ధి పనులను త్వరితగతిన వారం రోజుల లోపు పూర్తి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పనులకు అవసరం ఉన్న చోట అదనపు నిధులను సైతం కేటాయిస్తామని, పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండవ జత ఏక రూప దుస్తుల బట్టలను మండలాల వారీగా అందించామని, జూన్ నెలా ఖరు నాటికి రెండవ జత ఏక రూప దుస్తుల కుట్టు పనుల పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశిం చారు. ఏకరూప దుస్తులు కుట్టు పనులను సకాలంలో పూర్తి చేసేందుకు అవసరమైన మేర అదనపు టైలర్లను గుర్తించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రెండవ జత ఏక రూప దుస్తులు జూలై ప్రారంభంలో సరఫరా చేయాలని, ఆ దిశగా పనులు వేగవంతంగా పూర్తి కావాలని అన్నారు. జిల్లాలో మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరా సర్వే పనులు వేగవంతం చేయాలని, అవసరమైన మేర అదనపు లాగ్ ఇన్ లను తీసుకుని సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి జనావాసంలో ఉన్న ఇంటికి త్రాగునీటి సరఫరా వివరాలను సంపూర్ణంగా తెలియజేసెలా సర్వే నిర్వహించాలని, నిర్దేశిత గడువులోగా సర్వే పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఎంపిడిఓలను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాఖ అధికారి డి.మాధవి, ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్, ఈఈ పంచాయతీ రాజ్ గిరీష్ బాబు, జడ్పీ సీఈవో నరేందర్, మున్సిపల్ కమీషనర్ లు, మండల విద్యాశాఖ అధికారులు, సంబంధిత ఇంజనీర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య లో సి.ఎస్.ఇ వారి స్వాగత 2024...

# ఇ.ఇ.ఇ ఇంజనీరింగ్ వారి నవసంకేత 2K24 ప్రెషర్స్ పార్టీ

**సూర్య తిమ్మాపూర్**



శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల తిమ్మాపూర్ లో గురువారం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ వారి స్వాగత 2024, ఇ.ఇ.ఇ ఇంజనీరింగ్ వారి నవసంకేత 2K24 ల ప్రెషర్స్ పార్టీలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఇట్టి సందర్భంగా వారు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ మీరు ఈ నాలుగు సంవత్సరాలు క్రమం తప్పకుండా కళా శాలకు వచ్చినట్లయితే ఉత్తీర్ణత మాత్రమే కాకు ండా ప్రాంగణ నియామకాలు పొందగలరని తెలియ జేశారు. అటు తరువాత కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీ చైతన్య ఇంజ నీరింగ్ కళాశాలలో విద్యను అభ్య సించిన వందలాది విద్యార్థులు ఉన్నత విద్యకై ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన విశ్వవిద్యాలయాలలో అడ్మిషన్స్ పొంది విదేశాలలో స్థిరపడుతున్నారని తెలియ జేశారు. మనదేశంలో కూడా విదేశీ కంపె నీలు స్థాపించబడుతున్నాయి కావున కొద్ది రోజు లలో మీ అందరికీ ఉద్యోగ అవకాశాలు పొంద గలరని తెలి యజేశారు. అటు తర్వాత సి.ఎస్.ఇ విభా గాధిపతి డాక్టర్ ఖాజా జియావుద్దీన్ మాట్లా డుతూ కంప్యూటర్ రంగంలో ప్రతి సంవత్సరం టెక్నా లజీలో మార్పులు వస్తున్నాయని నూతన ఆవిష్కరణ గురించి, అడ్వాన్స్ టెక్నాలజీ గురించి ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలని, నూతన కోర్సులు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డాటా సైన్స్ మొదల గువాటి పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులను కోరారు. చివరగా ఇ.ఇ.ఇ విభా గాధిపతి పి. ఓదేలు యాదవ్ మాట్లాడుతూ ఏ దేశమైనా విద్యుత్ శక్తి లేకుండా అభివృద్ధి జరగదని, ఏ వస్తువు ఉత్పత్తి చేయాలన్న, మానవ మను గడకు నిత్యజీవిత ఆధారమైనదని, నేటి జీవితానికి సరిపడా విద్యుత్ శక్తి ఉత్పత్తి జరగ నట్లయితే ప్రపంచమే అంధకారం అవుతుందని, రానున్న రోజులలో ట్రాన్స్పోర్ట్ రంగం మొత్తం విద్యుత్ శక్తి పైననే ఆధారపడి ఉంటుందని, ఇ.ఇ.ఇ డిపా ర్ట్మెంట్ కి చాలా ప్రాముఖ్యత ఉంటుందని అందు వలన విద్యార్థులు సంపూర్ణమైన విజ్ఞానాన్ని కలిగి ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. ఇట్టి పార్ట కార్య క్రమంలో పాలనాధికారి పారువెల్ల రామా రావు, మీడియా ఇన్చార్జి గొంటి రమేష్, వివిధ డిపార్ట్మెంట్ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు.

## - జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్
## - జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య జగిత్యాల**



ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు పరిశీలించడానికి ఆసుపత్రి సందర్శన చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని పలు వార్డులను ఆయన సందర్శించి వైద్యులకు పలు సూచనలు అందించారు. ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డు, ఐ.సి.యు. , ఆపరేషన్ థియేటర్, మేల్, ఫిమేల్ వార్డులు, సిటీ స్కాన్, స్కానింగ్ రూమ్, ఎక్స్-రే, క్యాన్సర్ రోగుల చికిత్స కేంద్రాన్ని, వయో వృద్ధుల ఫిజియో థెరపీ సేవ కేంద్రంలను కలెక్టర్ పరిశీలించారు. ఆయా వార్డులలోని రోగులతో ముచ్చటిస్తూ అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో ప్రైవేట్ జీవనాధార మందుల దుకాణం ఏర్పాటుపై వైద్యులను అడిగి తెలుసుకుని వెంటనే తోలగించాలని సూచించారు. ఆసుపత్రిలో శానిటేషన్ నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ రేపటిలోగా చెత్త చెదారాన్ని, పనికిరాని స్క్రాప్ ను తొలగించాలని శానిటేషన్ ఇంచార్జీని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ రాములు, ఆర్.ఎం.ఓ. రాజేంద్ర ప్రసాద్, వైద్యులు, వైద్య సిబ్బంది ఉన్నారు.



# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో జాతీయ శరణార్థుల దినోత్సవం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రపంచంలో మానవాళికి అన్ని రకాలుగా సహాయపడాలని ప్రత్యేకంగ ఆహారం, వస్త్రాలను అందించడంలో ప్రధాన పాత్ర పోషించి ఖ్యాతి గడించడమే కాకుండా అత్యుత్తమ జీవనాన్ని కొనసాగించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు . కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో జాతీయ శరణార్థుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడి విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో శరణార్థులు నిర్లక్ష్యానికి గురైనారని మరియు వారి పట్టింపు ఎవరికి పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారని. ఇలా వ్యవహరించడం చాలా విచారకరమని తెలుపుతూ ప్రతి ఒక్కరు శరణార్థులకు ఆపన్నహస్తం అందించి సేవలో ముందంజలో ఉండాలని తెలిపారు. నేడు ప్రతి ఒక్కరు తీరిక లేకుండా పలు కార్యకలాపాలలో పాల్గొనడంతో శరణార్థులకు ఎటువంటి వసతులు దొరకడం లేదని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది శరణార్థులు ఉన్నారని, వారికి ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారని చెప్పారు. ఐక్యరాజ్య సమితి వారు సైతం శరణార్థులకు తగు గుర్తింపునివ్వడం ద్వారా వారి సమస్యలు పరిష్కారం అవుతున్నాయని హర్షం వ్యక్తం చేస్తు ప్రతి ఒక్కరు శరణార్థులకు చేయూతనివ్వడంతో పాటు వారి అభివృద్ధికి పలు వనరులను అందించి సహాయపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 100 క్వింటాల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత....

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పౌర సరఫరాల శాఖ, టాస్క్ ఫోర్స్ బృందం నిర్వహించిన ఆకస్మిక తని ఖీలలో 100 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం నిల్వలు పట్టుకోవడం జరి గిందని జిల్లా పౌర సరఫరాల శాఖ అధి కారి ప్రేమ్ కుమార్ తెలిపారు. గురువారం ధర్మారం మండలంలోని నరసింహులపల్లి గ్రామం ఎల్లమ్మ దేవాలయం వద్ద ఉన్న ఓపెన్ ఏరియా నందు ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీలు జరుపగా దాదాపు 100 క్వింటాళ్ల రేషన్ బియ్యం డంప్ ను గుర్తించామని, ఈ బియ్యాన్ని ఎవరు క్లెయిమ్ చేయడం లేదని, పంచనామా నిర్వహించి జిల్లా కలెక్టర్ తదుపరి ఆదేశాల వరకు ఎం.ఎల్.ఎస్ పాయింట్ వద్ద ఈ బియ్యాన్ని భద్రపరచడం జరుగు తుందని అన్నారు. ఈ తనిఖీలలో సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పుస్తకాలు అమ్ముతున్న ప్రైవేట్ పాఠశాలలు

**- ఏబీవీపీ కోరుట్ల నగర కార్యదర్శి మడవేణి సునీల్**

**సూర్య- కోరుట్ల**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారింది గాని పరిపాలన విధానం మారలేదు అలాగే అధికారం మారింది గానీ అధికారుల తీరు మారలేదు మద్యంపై వచ్చే ఆదాయం మీద ఉన్న ధ్యాస విద్యార్థుల భవిష్యత్తుపై లేకపోవడం పాఠశాలను విచ్చలవిడిగా వారికి నచ్చినట్లు పుస్తకాలు అమ్ముకుంటూ సరియైన అనుమతులు లేకుండా ప్రైవేట్ పాఠశాల లు నడిపిస్తున్న పట్టించుకునే సంబంధిత నాయకులు అధికారులు లేకపోవడం శోచనీయమని ఏబీవీపీ నగర కార్యదర్శి మాడవేని సునీల్ విమర్శించారు. గురువారం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు అయినా దేశ భవిష్యత్తు గాని నిర్మాణం చేసేటటువంటి విద్యారంగం మీద ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి పట్టింపు లేకుండా పోయిందని విద్యాసంస్థలు మొదలై సుమారుగా 10 రోజులు కావస్తున్న ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలు అత్యధిక ఫీజులు వసూలు చేస్తూ అనుమతులు లేకున్నా విద్యాసంస్థలను నిర్వహిస్తున్నారు. అలాగే ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా విచ్చలవిడిగా పుస్తకాలు అమ్ముతున్నప్పటికీ ఈ యొక్క అధికారులు మొద్దు నిద్ర వీడడం లేదు. ఈరోజు బ్రాండ్ల పేరుతోటి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అమ్ముతూ ఆ సిలబస్ కాకుండా వేరే పుస్తకాలను కొంటె మీకు విద్యను ఎవరు చెప్తారు అవి మా పాఠశాలలో చెల్లవు అంటూ బెదిరిస్తున్నారు. యాజమాన్యాలు అలాగే విద్యాసంస్థలన్ని విద్యా కేంద్రాలుగా ఉండాల్సిన విషయం మరిచి ప్రభుత్వ పాలకుల ప్రోత్సాహంతో వ్యాపార కేంద్రంగా మారిపోయాయి అలాగే నూతనంగా ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలకు పైగా కావస్తున్న ఈ యొక్క రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యారంగం గురించి మాట్లాడిన పాపాన పోలేదని, రాష్ట్రంలో మద్యానికి మంత్రి ఉన్నాడు కానీ విద్యకు మంత్రి కరువైపోయారనీ మద్యంపై వచ్చే ఆదాయం పై ఉన్న



ధ్యాస విద్యార్థుల బంగారు భవిష్యత్తు విద్య గురించి ఆలోచించే నాథుడే కరువయ్యాలని విమర్శించారు. రాష్ట్రంలో విద్యార్థులను కూడా విడదీసి మైనార్టీ విద్యార్థులకు స్కాలర్షిప్లు ఇచ్చి బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకపోవడం ప్రభుత్వం చేస్తున్న ఇట్టి దురాగతాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని ఇలాంటి వింత పోకడలు సభ్య సమాజంలో తగవని ఇప్పటికైనా తక్షణమే విద్యార్థులు అందరినీ ఒకే కోణంలో చూసి అందరికీ ఫీజు రియంబర్స్మెంట్ అందజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేసే విధంగా సరైన పద్ధతిలో నడిపే విధంగా స్పెషల్ కమిటీని వేసి ఉద్యామంలా నిర్వహించి ఇట్టి పరిస్థితులను చక్కదిద్దాలని లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు అందజేసి సమస్య పరిష్కరించే వరకు పోరాడుతామని ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీలని అరికట్టాలని డిమాండ్ చేశారు.

## దయాలసిస్ సెంటర్కు 5 బెడ్లు మంజూరు

**సూర్య -కోరుట్ల**



గత కేసీఆర్ ప్రభుత్వంలో కోరుట్ల నియోజకవర్గంలోని కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రిలో అప్పటి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కృషితో ఏర్పాటైన దయాలసిస్ సెంటర్ లోమరో 3 రోజుల్లో మరో 5 బెడ్ లు అందుబాటులోకి రానున్నాయి అని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. గురువారం ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పుడు 5 బెడ్లతో రోజుకి దాదాపు 49 మందికి దయాలసిస్ సేవలు అందిస్తున్నారు వైద్యులు అన్నారు. ఇటీవల జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రులతో కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ కోరుట్ల దయాలసిస్ సెంటర్ కు మరో 5 బెడ్లు కావాలని కోరగా వైద్య ఆరోగ్య శాఖ నూతనంగా మరో 5 బెడ్లు మంజూరు చేయడం జరిగింది ఎమ్మెల్యే తెలిపారు.



## ఘనంగా రాహూల్ గాంధీ జన్మదిన వేడుకలు

**సూర్య ధర్మపురి:**

ఏఐసీసీ అగ్ర నేత రాహూల్ గాంధీ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్థానిక నంది కూడలిలో కాంగ్రెస్ పార్టీ ధర్మపురి మండల శాఖ ఆధ్వర్యంలో నాయకులు కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం స్కూల్ విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, కస్తూరి శ్రీనివాస్, కుంట సుధాకర్, సీపతి సత్యనారాయణ, షబ్బీర్, వొజ్జల లక్ష్మణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గం ఏర్పాటు

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. 16 కుల సంఘాల సభ్యుల సమా వేశం అనతరం గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా ఎడిపెల్లి గంగారెడ్డి,ఉపధ్యక్షుడీగా గోడీసెల భుమేష్ గౌడ్,కోశాధికారి గా పుప్పాల నరేంధర్,రెటర్ గా రాపర్తి దేవేంధర్ లు ఎకగ్రివంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులు గా అంకతి రాజన్న,ఎస్కిల శ్రీనివాస్, నూనే సంతోష్,రాధరపు లింగం, గుడ్ల రాజేంధర్,పల్లి పెద్దులు,మెగిలి స్వామి దాస్,తరి రాజ్ కుమార్,పట్నం లక్ష్మణ్,అక్కపెల్లి గోపాల్,గాందారి శ్రీకాంత్, అల్లకుంట లస్మయ్య లు నియమకం అయ్యారు. అనతరం గ్రామం లోని అతిపురతన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి అలయం లో ప్రత్యేక పుజలు నిర్వహించారు.నుతనం గా ఎన్నికైన సభ్యులను పలువురు అభినందించారు.

## అంగన్వాడి కేంద్రంలో నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

**సూర్య, కోరుట్ల టౌన్**



పట్టణంలోని 23వ వార్డు ఏస్కొని గుట్ట అంగన్వాడి కేంద్రంలో జాతీయ నులిపురుగుల దినోత్సవం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వార్డు కౌన్సిలర్ పుపాల ఉమాదేవి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండు దశలుగా ఆరు నెలలకు ఒకసారి ఒక సంవత్సరం పిల్లల నుండి 19 సంవత్సరాల వరకు ఈ మాత్రలు వెయ్యడం జరుగుతుందని, ప్రతి బిడ్డకు వ్యక్తిగత పరిశుభ్రత లోపించడం వివిధ కారణాలవల్ల పిల్లల్లో వర్మ ఇన్ఫెక్షన్ ఏర్పడుతుందన్నారు. అందుబాటులో లేని పిల్లలకి మళ్లీ 27 తేదీ గురువారం రోజున ఈ కార్యక్రమం నిర్వహించనునట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ రాధా రాణి %=దీూఖ%, డాక్టర్ రమ్య %మీూనూ%, ఫార్మా సిస్టర్ భార్గవి, నిరోష , నాగరాణి, ఆశ నాగమణి, అంగన్వాడి టీచర్ బి.రజిత, ఆయా పర్వీన్ వార్డులో పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## నులి పురుగుల నివారణ మందుల పంపిణీ

**సూర్య ఇబ్రహీంపట్నం**



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని కేజీబీవీ స్కూలులో ఆల్బెండజోల్ మాత్రలను ఎంపీటీసీ తిమ్మని రాములు ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ నులి పురుగులు మన శరీరంలో ఉండటం వల్ల మనం తీసుకునే ఆహారంలో పోషకాలు గ్రహిస్తాయని దీనివల్ల అనిమీయ, రక్తస్రావం, ఎదుగుదల సరిగా లేకపోవడం జరుగుతాయని వీటి నివారణకు నులిపురుగు నివారణ మాత్రలు తీసుకోవాలని తెలిపారు. 1 నుండి 19 సంవత్సరాల వయసు పిల్లలకు మాత్రలను పంపిణీ చేశారు. నులి పురుగు నివారణ మాత్రలను మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అంజిత్ రెడ్డి, డాక్టర్ శ్రీ హరీష కుమార్, జి విజయభాస్కర్, ఉదయ ప్రసాద్, కేజీబీవీ ఇన్చార్జి ప్రిన్సిపాల్ గీత ఏఎన్ఎం లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## వనభోజనంలో తేనెటీగల దాడి

**సూర్య మల్యాల**



మల్యాల లో వనభోజనానికి వెళ్లిన 8 మందివ్యక్తులపై తేనెటీగలు దాడి చేసిన ఘటన గురువారం చోటుచేసుకుంది. మల్యాల మండల కేంద్రానికి చెందిన కట్కూరి పోచయ్య కుటుంబ సభ్యులతో కలిసి పోచమ్మ బోనాలు తీసుకుని వనభోజనానికి స్థానికంగా ఉన్న బీసీ హాస్టల్ సమీపంలో గల చింత చెట్ల కింద కట్టెల పొయ్యి మీద వంట చేస్తున్న క్రమంలో పొగకు చింత చెట్టుపై ఉన్న తేనెటీగలు అక్కడ ఉన్న 8 మంది వ్యక్తులపై దాడి చేశాయి. తేనెటీగల దాడిలో గాయపడిన వారిని సమీపంలోని మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు.

## వరి పంటకు మద్దతు ధర పెంపు పై హర్షం

**సూర్య, కోరుట్ల టౌన్**



బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన తొలి కేబినెట్ సమావేశంలో కేంద్రం వరి పంటకు కనీస మద్దతు ధర “2320” కి పెంపుపై బీజేపీ నాయకులూ హర్షం వ్యక్తం చేసారు. వరితో పాటు మరో పదహారు పంటలకు మద్దతు ధర పెంచిన ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి కోరుట్ల భారతీయ జనతా పార్టీ నాయకులు, రైతులు, పాలాభిషేకం చేసి, ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ లో అత్యధికంగా సాగుచేసే వరి పంట గురించి ప్రధాని దృష్టికి తీసుకెళ్లి మద్దతు ధర వచ్చేలా కృషి చేసిన నిజమాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్,జిల్లా అధికార ప్రతినిధులు పీసరి నర్సయ్య, ఇందురి తిరుమల వాసు,కౌన్సిలర్ మాడవేని నరేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యాల నవీన్ కుమార్, పట్టణ కిసాన్ మోర్చ అధ్యక్షులు ఎల్లాల నారాయణ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్, సీనియర్ నాయకులు పట్టపురం యధ గౌడ్, బూత్ అధ్యక్షులు, మామిడి మల్లేష్ రెడ్డి, సంపతి మల్లేశం,చిట్యాల రాజేందర్,కార్యకర్తలు, రైతు నాయకులు గడ్డం తిరుపతి రెడ్డి, కందరి రత్నాకర్ రెడ్డి , పట్టాపురం జయదేవ్, శనిగారపు గంగరాజం, కథలాపూరం శ్రీనివాస్, కొప్పెల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పంటలకు మద్దతు ధర పెంచడం హర్షణీయం

**- బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపల్లి**

**సూర్య - కథలాపూర్**



మోడీ ప్రభుత్వం అన్ని పంటలకు మద్దతు ధర పెంచడం హర్షణీయమని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపల్లి గోపాల్ రెడ్డి అన్నారు.గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రెట్కతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించాలని అన్ని రకాల పంటలకు మద్దతు ధర ప్రకటించిందని పేర్కొన్నారు. వరికి రూ:117 లు, మొక్క జొన్న పంటకు రూ:135 లు ఇతర పంటలకు రైతులకు మేలు జరిగేలా మద్దతు ధర ప్రకటించిందని చెప్పారు.ఈ సందర్భంగా ప్రధాన మంత్రి మోడీ కి రైతుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల పంటలకు రూ:500ల బొనస్ ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చి సన్న రకాలకె ఇస్తాననడం రైతులను మోసం చేయడమేనని అన్నారు. ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని, రైతు భరోసను రెట్కతులు పండించే భూములకు మాత్రమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## పిల్లలు ఆరోగ్యంగా ఉండాలి ఎంపిటిసి జగన్ మోహన్ రెడ్డి

**సూర్య కొడిమ్యాల**



జాతీయ నులి పురుగులు నిర్మూ లన దినోత్సవ కార్యక్రమంలో భాగంగా గురూారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని అన్ని గ్రావాలలో 1నుండి19 సంవత్సరాల పిల్లలందరికీ ఆలెభ్ండెజాల్ మాత్రలను పంపిణీ చేయడం జరిగింది. రామ్ సాగర్ గ్రామం లోని పాఠశాలలో జరిగిన కార్యక్రమం లొ ఎంపిటిసి డబ్బు జగన్ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సంధర్భంగా ఎంపిటిసి డబ్బు జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క పిల్ల వాడు ఆరోగ్యంగా ఉండాలి అని కోరారు.ప్రతి ఒక్క చిన్నారులను ఆరోగ్యంగా ఉండే విధంగా చూసుకోవాలి అని ఈ భాధ్యత ప్రతి ఒక్క తల్లితండ్రుల పై ఉందని ప్రభుత్వాలు ఉచితంగా అందిస్తున్న వైద్యంను ఉచిత మందులను సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారుల సలహాలు సూచనలను పాటించాలని కోరారు.అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో, కాలేజీలో, అంగన్వాడి కేంద్రాలలో, పాఠశాలలొ పిల్లలకు ఈ మాత్రలను పంపిణీ చేయడం జరిగింది అని మండల వైద్య అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వైద్యాధికారిని డా. పరమేశ్వరి, సి హెచ్ ఓ రాజశేఖర్, రాంసాగర్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను , సంద్రాలపల్లి లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని,సందర్శించి పిల్లలకు ఇస్తున్న మాత్రలను పరిశీలించారు. మాత్రలు వేసుకునే పిల్లలకు తగిన జాగ్రత్తలు సూచనలు ఇచ్చారు. ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే వెంటనే వైద్య సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి డబ్బు జగన్ మోహన్ రెడ్డి, మండల వైద్య అధికారిని పరమేశ్వరీ, సిహెచ్ఓ రాజశేఖర్, ఎంఎల్ఎచ్ పి లు నవనీత,శ్రావణ్ , హెల్త్ సూపర్వైజర్ అలివేలు, వెంకటనరసమ్మ, హెల్త్ అసిస్టెంట్లు వేణు, లచ్చయ్య, సుదర్శన్ అన్ని గ్రామాల ఏఎన్ఎం లు, ఆశాలు,తదితరులు పాల్గొన్నారు.

# గనుల వేలంలో సింగరేణి పాల్గొనకూడదు

## -రాష్ట్ర ప్రభుత్వ ప్రకటనను వ్యతిరేకిస్తున్నాం -సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక

సూర్య-గోదావరిఖని:

దేశంలోని గనులు, ఖనిజాల వేలానికి సంబంధించిన బిడ్డింగ్ ప్రక్రియలో సింగరేణి సంస్థ పాల్గొనకూడదని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు ఎండి.రియాజ్ అహ్మద్, ఐ.కృష్ణ, నేరటి రాజన్న, జి.రాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఇక్కడికి హెచ్ఎంఎస్ కార్యాలయంలో కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు, నాలుగు బొగ్గు బ్లాక్ ల వేలంలో గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం వేలంలో పాల్గొంటామని ప్రకటించడాన్ని సమావేశం తీవ్రంగా వ్యతిరేకించింది. అవసరమైతే కార్మికులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న నాయకులు హెచ్చరించారు. బొగ్గు గనులకు సంబంధించిన వేలంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఆక్షేపిస్తూ, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని



ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గుజరాత్ రాష్ట్రంలో ఏ విధానమైతే అమలు జరుగుతుందో తెలంగాణలో కూడా అదే విధానంలో బొగ్గు బ్లాకులను రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని సింగరేణి సంస్థకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. కేంద్రం మైనింగ్ పాలసీ తీసుకువచ్చి గనులను ప్రైవేటు పరం చేసి కార్పొరేట్ శక్తులకు కేంద్రంలో ని ఎన్డీఏ, బిజెపి ప్రభుత్వాలు అప్పజెప్పడాన్ని 10 ఏళ్ల నుండి చూస్తున్నామని కార్మిక సంఘాల నాయకులు చెప్పుకొచ్చారు. దేశంలోని సహజ వనరులు, సంపదను ప్రజలకు చెందకుండా నూతన మైనింగ్ పాలసీ తీసుకువచ్చి వేలం ద్వారా కట్టపెట్టడాన్ని సమావేశం తీవ్రంగా వ్యతిరేకించింది. తెలంగాణ రాష్ట్రంలో 2015 లో మినరల్ బ్లాకుల వేలం ప్రక్రియ అమల్లోకి వచ్చినప్పటినుండి దేశవ్యాప్తంగా 354 మినరల్ మేజర్ బ్లాకులను వేలం వేశారని తెలిపారు. గడచిన తొమ్మిదేళ్లలో ఏ ఒక్క గనిని వేలం వేయలేదని ఈ ప్రక్రియలో రాష్ట్రం విఫలమైతే తామే వేలం చేపడతామని కేంద్రం రాష్ట్రాన్ని హెచ్చరించిందని అన్నారు. ఇప్పటికే కోల్ ఇండియాలో అనేక బ్లాక్ లను, సింగరేణిలో నాలుగు బ్లాకులను వేలంలోకి తీసుకవచ్చారనీ,.ఈ ప్రైవేటీకరణను కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేలం విధానాన్ని వ్యతిరేకించి కేంద్రం ప్రభుత్వం చేస్తున్న హెచ్చరికలను ప్రజలతో కలిసి తిప్పి కొట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కోరారు. సింగరేణిలోని కార్మిక సంఘాలు, ఇతర మైనింగ్ సెక్టార్ లలో కార్మికులు, కార్మిక సంఘాలు ఉద్యమబాట పట్టాలని, కేంద్రానికి సరైన సమాధానం చెప్పాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు.

## గాయత్రి విద్యా నికేతన్ లో అల్బెండజోల్ మాత్రల పంపిణీ

సూర్య-పెద్దపల్లి టౌన్



జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ రోజు పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో నులి పురుగుల నివారణ మాత్రలను (అల్బెండజోల్) గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులంతా వ్యక్తిగత పరిశుభ్రత పాటించినట్లయితే ఎలాంటి వ్యాధులు మన దరి చేరవని అన్నారు. కావున విద్యార్థులంతా పరిశుభ్రత పాటించాల్సిన అవసరాన్ని పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, ఎ ఎన్ ఎమ్ లు పాల్గొన్నారు.

## వీడియో నీడలో ...ముగిసిన డ్రైవింగ్ టెస్ట్

### -308 మంది డ్రైవింగ్ టెస్ట్ కు హాజరు

### -ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు

సూర్య, సెంటినరీ కాలనీ



సింగరేణి సంస్థ లో ఈ.పి.ఆపరేటర్ ట్రెయినీ (కేటగిరీ-5) ఉద్యోగ నియామకాలకు సంబంధించి అంతర్గత అభ్యర్థుల కోసం సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఆర్జీ-2, 3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల అభ్యర్థుల కోసం 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించిన డ్రైవింగ్ నైపుణ్యత పరీక్షలు ముగిసాయి. ఈ పరీక్షల్లో మొత్తం 337 మంది అభ్యర్థులకు గాను 308 మంది హాజరయ్యారని, వీడియో నీడలో ... డ్రైవింగ్ టెస్ట్ ముగిసిందని ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ డ్రైవింగ్ నైపుణ్యత పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులు ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న రాత పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుదన్నారు. అలాగే ఇట్టి పరీక్షలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించిన కమిటీ సభ్యులను వారు అభినందించారు.

## చిన్నారులకు పండ్లు పంపిణీ

సూర్య, సెంటినరీ కాలనీ



కమాన్పూర్ మండల సీనియర్ పాత్రికేయుడు జబ్బర్ ఖాన్ జన్మ దినం సందర్భంగా గురువారం చి న్నారులకు పండ్లు పంపిణీ చే శా రు. గోదావరిఖనిలోని ఎండిహె చ్ డబ్ల్యు బాలల సంరక్షణ సంస్థలో సీనియర్ పాత్రికేయులు, సామాజిక సేవ మిత్ర స్ఫూర్తి అవార్డుల గ్రహీత జబ్బర్ ఖాన్ జన్మదిన వేడుకలు జరిగాయి. తెలంగాణ ఉద్యమ మాజీ పోలీస్, డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్య ఆధ్వర్యంలో పిల్లలకు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి చాక్లెట్లు, బిస్కెట్లు, అరటిపండ్లు అందించడం జరిగింది. తెలంగాణ ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రోత్సాహంతో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆ భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో ఉం డాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పోచంపల్లి రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి డిస్పెన్సరీ నీ పట్టించుకోని అధికారులు

సూర్య, సెంటినరీ కాలనీ



రామగిరి మండలం సెంటనరీ కాలనీలోని డిస్పెన్సరీ ను పట్టించుకునే అధికారులు కరువయ్యారని, మహిళా డాక్టర్లు లేక మహిళలు ఇబ్బంది పడుతున్నారని రామగిరి మండల బిజెపి అధ్యక్షుడు మొలు మూరి శ్రీనివాస్ అన్నారు. సెంటినరీ కాలనీ లోని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమానికి ఎంతో ఖర్చు చేస్తున్నామని చెప్పే సింగరేణి సంస్థ కార్మిక కుటుంబాలకు సరైన వైద్యం అందించకపోవడం బాధాకరమని, కార్మిక కుటుంబాలు గోదావరిఖని లేక పెద్దపెల్లి ప్రైవేట్ హాస్పిటల్ లను సందర్శించడం జరగుతుందన్నారు. మహిళలు వారికి ఉన్న సమస్యలు చెప్పుకోవాలంటే కనీసం మహిళా డాక్టర్ లేరని, గర్భవతులకు డిజిఓ ఉండవలసిన అవసరం ఉందన్నారు. కార్మికుల కష్టార్జితం ప్రైవేట్ హాస్పిటల్ పాలవుతుందన్నారు. ఇప్పటికైనా డిస్పెన్సరీలో విసిటింగ్ డాక్టర్లను ఏర్పాటు చేయాలని, కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, సింగరేణి యాజమాన్యం దృష్టి సారించి ఆర్జీ-3 డిస్పెన్సరీ ని 10 పడకల హాస్పిటల్ గా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్, కందుల రాము, ధీరజ్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సామాగ్రి అందజేసిన చిన్నారి తల్లిదండ్రులు

సూర్య, సెంటినరీ కాలనీ



రామగిరి మండలం పన్నూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో బూర్ల శ్రీకాంత్-సహజ దంపతుల కూతురు బూర్ల ఆధ్య రెండవ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. చిన్నారి తరపున విద్యార్థులకు బుక్స్, పెన్స్,బ్యాగ్స్ పంపిణీ చేయడం జరిగింది. కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. తన కూతురు పుట్టిన రోజు వేడుకలు పిల్లలందరితో కలిసి చేసుకోవడం చాలా సంతోషాన్నిచ్చిందని సహజ- శ్రీకాంత్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శోభ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నిరంతర సామాజిక సేవకులు "జర్నలిస్టులు".

### - జర్నలిస్టులకు రూ.10 లక్షల విలువగల ఇన్సూరెన్స్ పాలసీ.

### - ప్రెస్ క్లబ్ (జేఏసీ) అధ్యక్షులు వాసరి రవి

సూర్య, రాయికల్



సమాజంలో ప్రజలకు నిరంతర సామాజిక సేవకులుగా జర్నలిస్టులు పనిచేస్తున్నారని రాయికల్ మండల ప్రెస్ క్లబ్ (జేఏసీ) అధ్యక్షులు వాసరి రవి అన్నారు.రాయికల్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్(జేఏసీ) ఆధ్వర్యంలో చేపట్టిన వర్కింగ్ జర్నలిస్టులకు వ్యక్తిగత ఇన్సూరెన్స్ పాలసీ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు వాసరి రవి మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో జర్నలిస్టులు వృత్తియే దైవంగా,సమాజసేవ పరమావధిగా భావించి తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు.మహమ్మారి కరోనా కల్లోలంలోను,ప్రస్తుతం నవీన సమాజంలోనూ చాలీచాలని వేతనాలతో,నిరంతరం వృత్తి యే దైవంగా భావించి, ప్రమాదాలను సైతం లెక్కచేయకుండా,తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వర్తిస్తున్నారని,మన కుటుంబాలకు మనమే రక్షగా ఉండేందుకు ప్రమాద బీమా పాలసీలను తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన వ్యక్తిగత వర్కింగ్ జర్నలిస్టులకు ప్రమాద బీమా రూ. 10 లక్షలు విలువగల పోస్టల్ పాలసీలను చేయగా,అట్టి పాలసీ కార్డులను స్థానిక సబ్ పోస్ట్ మాస్టర్ బి. రాజు,స్థానిక ప్రెస్ క్లబ్ నాయకుల సమక్షంలో వర్కింగ్ జర్నలిస్టులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ (జేఏసీ) ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్,కోశాధికారి మచ్చ శేఖర్,ఉపాధ్యక్షులు నాగిరెడ్డి రఘుపతి,సాయికుమార్, సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్,డాక్ సేవక్ ఉమా మహేష్,పాత్రికేయులు రసూల్,వాసం లింబాద్రి,విజయ్,ఎనుగంటి రాజు, మాణిక్యం గంగాధర్,గంట్యాల ప్రవీణ్,చెలిమేల మల్లేశం, సంజీవ్, అనిల్, లక్ష్మణ్, కృష్ణారెడ్డి,జితేందర్,మహేష్,శంకర్,సీనియర్ పాత్రికేయులు తది తరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ

సూర్య,రాయికల్

రాయికల్ మండలం ఆలూరు ప్రాథమిక పాఠశాలలో జే.యు. అగ్రి సైన్సెస్ %d% రైతు సేవా కేంద్రం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారిని గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో జే.యు ప్రతినిధులు సాయిరాజ్,చైతన్య,పాండు,రైతు సేవా కేంద్రం నిర్వాహకులు విజయ్, అజయ్,మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి,నాయకులు రాజశేఖర్, ప్రధాన ఉపాధ్యాయులు సతీష్,సాయికృష్ణ,కవిత, శృతి పాల్గొన్నారు.



## భీంరాజ్ పల్లి లో ఘనంగా పోచమ్మ బోనాలు

సూర్య, గొల్లపల్లి



గొల్లపల్లి మండలంలోని భీంరాజ్ పల్లి గ్రామంలో గురువారం గ్రామ దేవత పోచమ్మకు బోనాలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకొని ముందుగా మహిళలు ఆలయానికి బయలుదేరారు. దారిలో ఉన్న బొడ్రాయి, సారగమ్మ,మహాలక్ష్మి, పెద్దమ్మ, మైసమ్మ దేవతలకు టెంకాయలు కొట్టారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. శివసత్తుల పూనకాలు, డప్పు చప్పుళ్ళు, యువకుల కేరింతల మధ్య బోనాల ఊరేగింపు నిర్వహించారు నిర్వహించారు. అనంతరం మేకలు బలిచ్చారు. వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లేల చూడాలని బోనాల నైవేద్యాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొమ్మెన కుమార్, మాజీ సర్పంచ్ సుజాత, ఉపసర్పంచ్ దూసరవి, నాయకులు కంది స్వామి, సింగారపు లచ్చయ్య, బొమ్మన వెంకటేశం, రేవెల్ల సత్తయ్య, కంది సత్యనారాయణ, సింగారపు మహేష్,పొట్ట తిరుపతి, సామల జనార్ధన్, రేవెల్లి రాయలింగు, కంది సత్తయ్య,తక్కల్ల గజేందర్, శేఖర్ పాల్గొన్నారు

## కళ్యాణలక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

సూర్య మల్యాల

మల్యాల మండల మండల కేంద్రం రైతు వేదికల్లో గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 70 మంది లబ్ధిదారులకు 70 లక్షల 8 వేల120 విలువగల చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దింటిఆడబిడ్డకు అండగా కళ్యాణ లక్ష్మి షాద్ ముబారక్ చెక్కులనుఅందజేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ అగంతపు రవళి తహసిల్దార్ మునిందర్ ఎంపీడీవో స్వాతి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనంద్ రెడ్డి వైస్ ఎంపీపీ పోతాని రవి కాంగ్రెస్ నాయకులు దారం అది రెడ్డి వీరబత్తిని శోభారాణిబత్తిని శ్రీనివాస్ గౌడ్ వెల్మ లక్ష్మారెడ్డి నేరెళ్ల సతీష్ రెడ్డి ముత్యాల నర్సింహారెడ్డి శనిగారపు తిరుపతి అల్లూరిరాజు రెడ్డి దూడం రామాంజనేయులు తాళ్ల హరినాథ్ నక్క అనిల్ మర్రిలక్ష్మణ్ భాస్కర్ కట్కూరి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యవంతమైన పిల్లలే దేశానికి బలం

### - జడ్పీ చైర్ పర్సన్ విజయ

**సూర్య, హుజురాబాద్**

సమాజంలో ఆరోగ్యవంతమైన పిల్లలే దేశానికి బలం అని, నులిపురుగుల నివారణ కోసం ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందించే మాత్రలను వేసుకోవాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు వేసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మాత్రలను 1 నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా వేయాలని, దానికి తల్లిదండ్రులు సహకరించాలని అన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే వారి భవిష్యత్తు బాగుంటుందని అన్నారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, కౌన్సిలర్ రమాదేవి, కమిషనర్ సల్వాది సమ్మయ్య, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ చందు నాయక్, వైద్యాధికారులు డాక్టర్ మధుకర్, డాక్టర్ జరీనా సాజిద్, ఉపాధ్యాయులు తిరుమల, సారయ్య, ఈశ్వర్ రెడ్డి, రాములు, మల్లేశం, కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

### అల్ఫోర్స్‌లో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ....

హుజురాబాద్ పట్టణంలోని బండ అంకూస్ రోడ్ లో గల అల్ఫోర్స్ జీనియస్ స్కూల్ లో గురువారం జాతీయ నులిపురుగు నివారణ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 19 ఏళ్ళ లోపు 325మంది విద్యార్థులకు మాత్రలను అందజేశారు. వైద్య సిబ్బంది పర్యవేక్షణలో మాత్రలు పంపిణీ చేయగా, తల్లిదండ్రులు దగ్గరుండి తమ పిల్లలను చూసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంగీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## మంత్రిని బదనాం చేస్తే సహించం

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను బదనాం చేస్తే సహించేది లేదని రామగిరి ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. సెంటినరీ కాలనీ లోని శ్రీపాద భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, తమ ప్రభుత్వం అన్యాయం, అక్రమాలు చేసే వారి పట్ల ఎంత కఠినంగా చర్యలు తీసుకుంటుందో తెలియజెప్పిందన్నారు. తప్పు చేసిన కాళేశ్వరం ఎస్ఐ ని ఇరవై నాలుగు గంటలు కూడా గడవక ముందే సదరు ఎస్సైని అరెస్టు చేయడమే కాకుండా అతడిని శాశ్వతంగా ఉద్యోగం నుండి తొలగించిందన్నారు. కానీ గత భారాస ప్రభుత్వం సదరు ఎస్సై ఆసిఫాబాద్ జిల్లా రెబ్బన లో పని చేస్తున్న క్రమంలో ఇలాంటి ఘటనే జరిగితే అంటిముట్టని చందంగా ఉండడం, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం మూలంగానే ఈ దాష్టికం జరిగిందన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ స్మగ్లర్స్ మీద పట్ల ఉక్కుపాదం మోపుతూ కూకటివేళ్ళతో పెకిలిస్తుందన్నారు. అలాగే రాష్ట్రంలో గుట్కా ,పాన్ మసాలా లాంటి వాటిని పూర్తి స్థాయిలో నిషేధించిందన్నారు. మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, అవినాష్, పన్నూరు ఎంపీటీసీ కొప్పుల గణపతి, రాజ్ కుమార్, మండల సోషల్ మీడియా కన్వీనర్ సిద్ధం మురళీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలవేన శ్రీకాంత్, యువజ న కాంగ్రెస్ నాయకులు భోగే ప్రకాష్, ఆరెల్లి మహేందర్ గౌడ్, వేగోళం సంతోష్ గౌడ్, గుడిసెల సంతోష్, కన్నూరి శ్రీకాంత్, సిద్ధం రాం నారాయ ణ, రఘుపతి, గొట్టముక్కల మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు

## 24వ తేదీన నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తామని బరితెగించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పడాన్ని నిరసిస్తూ ఈ నెల 24వ తేదీన పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఆఫీసు ముందు నిర్వహించే ఐఎఫ్టీయూ ధర్నాను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పిలుపునిచ్చారు.ఆర్జీ-3 డివిజన్ లో వివిధ విభాగాల్లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి రాగానే నాలుగు లేబర్ కోడులను అమలు చేస్తామని బరితెగించి ప్రకటించిందని, ఈ ప్రకటనను ఐఎఫ్టీయూ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ ప్రకటనను వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నాలుగు లేబర్ కోడులను అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని, అదే విధంగా 2023లో డిసెంబర్ లో అధికారంలోకి వచ్చిన ఆరు నెలలు పూర్తయినప్పటికీ నేటికీ కార్మికుల సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ గెజిట్లను పెరుగుతున్న ధరలకు అనుగుణం కాకుండా చాలా తక్కువ వేతనాలతో కుదింపు చేయడం జరిగిందని, ఇది కార్మిక వ్యతిరేక చర్యగా గత కేసీఆర్ ప్రభుత్వం 5 షెడ్యూల్ జీవోలను విడుదల చేసింది కానీ యాజమాన్యంల ఒత్తిడితో వాటికి గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వకుండా తొక్కేసిందన్నారు. కాబట్టి ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ని అన్ని రంగాల కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెరిగే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో జి.నర్సయ్య, ఎస్కే ఇమామ్, రఘుపతి, మట్ట ఊదేలు, సదానందం, మహేష్, పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణకు మాత్రల పంపిణీ

**సూర్య, వీణవంక**



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం వీణవంక మండలంలోని చల్లూరు, వీణవంక మండల కేంద్రంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా చల్లూరు లో వైద్యురాలు కీర్తన అల్బెండజోల్ మాత్రలు పంపిణీ ఏర్పాటు చేయగా ఎంపిడిఓ శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఇదిలా ఉండగా వీణవంక మండల కేంద్రంలో వైద్యురాలు వరుణ లు విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపివో ప్రభాకర్, అంగన్ వాడి టీచర్లు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్, ఖమ్మం రీజనల్ మేనేజర్లు

**సూర్య కరీంనగర్ జిల్లా**



వరంగల్ మరియు ఖమ్మం రీజియ న్లకు నూతన రీజనల్ మేనేజర్లుగా నియమితులైన డి. విజయభాను, ఎ సరిరాం కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్ సి. వినోద్ కుమార్ ని మర్యాదపూర్వకంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పదోన్నతిపై వచ్చిన వారిద్దరినీ అభినందించారు. డి. విజయభాను గతంలో చార్మినార్ డివిజన్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్) గా, ఎ. సరిరాం రంగారెడ్డి రీజయన్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ ( మెకానికల్ ) గా పనిచేశారు.

## పాడి పరిశ్రమను పెంపోందిస్తా

### - కరీంనగర్ డెయిరీ గ్రామ అధ్యక్షుడిగా గుండెకారి మాధవ్...

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ పరిధిలోని బంజెరుపల్లె కరీంనగర్ డెయిరీ అధ్యక్షుడిగా గుండెకారి మాధవ్ మరోసారి ఎన్నికయ్యారు.రూట్ సూపర్వైజర్ అప్పల మల్లయ్య ఆధ్వర్యంలో గురువారం కమిటీని ఎన్నుకున్నారు. తన ఎన్నికకు సహకరించిన డైరెక్టర్లకు పాల ఉత్పత్తిదారులకు మాధవ్ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.కరీంనగర్ డెయిరీ చైర్మన్ రాజేశ్వర్ రావు సహకారంతో పాల కేంద్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకొస్తానని చెప్పారు.రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను పెంపొందించుకున్నట్లయితే మరింత ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చని అధ్యక్షులు మాధవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గంధం బక్కయ్య,గంధం అశోక్,గంధం రమేష్,గంధం అశోక్,గంధం శ్రీనివాస్,గంధం చంద్రయ్య, తాడం రాజయ్య, గుండెకారి రాజు,తాటిపెల్లి జనార్దన్ లుపాల్గొన్నారు.

## త్వరలో మండలంలో పర్యటిస్తా....

### - రేపటి యోగాలో కార్యకర్తలందరూ పాల్గొనాలి

### - తిమ్మాపూర్ బీజేపీ కార్యకర్తలతో కేంద్ర మంత్ర

**సూర్య తిమ్మాపూర్**



పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తర్వాత వివిధ మండలాల పర్యటన సందర్భంగా ముందుగా తిమ్మాపూర్ మండలంలో పర్యటిస్తానని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బీజేపీ కార్యకర్తలతో పేర్కొన్నట్లు పార్టీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి తెలిపారు.కేంద్ర మంత్రి గా మొదటిసారి కరీంనగర్ వచ్చిన ఆయనను తిమ్మాపూర్ మండల బీజేపీ కార్యకర్తలు గురువారం ఆయన నివాసంలో కలిసారు.పూల బొకే అందించి,శాలువాతో సన్మానం చేసారు.వివిధ కార్యక్రమాలలో బిజీ గా ఉన్నందున మండలాల వారిగా కార్యకర్తలతో కలవలేకపోతున్నానని పేర్కొనట్లు అధ్యక్షులు తెలిపారు.యోగాతో భారత దేశానికి అంతర్జాతీయ గుర్తింపు వచ్చిందని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు కార్యకర్తలు, ప్రజలతో కలిసి రేపటి యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కేంద్ర మంత్రి పేర్కొన్నట్లు తెలిపారు. అలాగే ప్రజలెదుర్కొంకొంటున్న సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలు వారికి అందుబాటులో ఉండాలని సూచించినట్లు తెలిపారు.పార్టీ అభివృద్ధి కోసం ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేసి గుర్తింపు తెచ్చుకోవాలని అన్నట్లు తెలిపారు.జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, మండల కార్యదర్శి మాడిశెట్టి వెంకటేశం, బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,తొర్తి సంతోష్,కిసాన్ మోర్చా అధ్యక్షులు కంది రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్,మహిళా మోర్చా అధ్యక్షురాలు చింతం వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి జాడి రవళి,వివిధ గ్రామాల బూత్ కమిటీ అధ్యక్షులు చింతల సంపత్ రెడ్డి,వెలుగు మధు,రేగూరి సుగుణాకర్, సింగిరెడ్డి పవన్ సాయిరెడ్డి, పాటకుల చొక్కయ్య, మామిడి రాజు,ఆరెల్లి అన్వేష్,మాడిశెట్టి సత్యనారాయణ,గట్టు రాజు, మహేష్ తదితరులు ఉన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన వొడితల ప్రణవ్ బాబు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం ఘన్ముకుల గ్రామంలో ఇటీవల మరణించిన పెండ్యాల మల్లా రెడ్డి, గాజుల అంకూస్ అలాగే ఇటీవల అనారోగా నికి గురైన ఎండి. నసీరొద్దీన్ కూతురు హర్షిన్ ను గురువారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. హర్షిన్ ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారి కుటుంబ సభ్యులకు వివరించారు. ప్రణవ్ వెంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి. సాహెబ్ హుస్సేన్, నాయకులు నల్ల కొండల్ రెడ్డి, చదువు జై పాల్ రెడ్డి, కట్కూరి ఉపేందర్ రెడ్డి, మల్లారెడ్డి, సమ్మిరెడ్డి, కొండల్ రెడ్డి, ఎండి. రషీద్, ఎండి. సలీం, మోహన్ రెడ్డి, మద్దుల ప్రశాంత్, సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఒకటి నుండి 19 సంవత్సరాల వయసున్న పిల్లలందరూ నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలి

### - ఒకటవ డివిజన్ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలందరూ తప్పకుండా నలిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలని ఒకటో డివిజన్ తీగలగుట్టపల్లి కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ అన్నారు.జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం తీగల గుట్టపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా ఆల్బెండజోల్ టాబ్లెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఇట్టి టాబ్లెట్ల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక 1వ డివిజన్ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడారు. మాట్లాడుతూ నలి పురుగుల ద్వారా పిల్లల్లో శారీరకా ఎదుగుదల ఉండదని , వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుందన్నారు . పిల్లలు శారీరకంగా బలంగా ఉన్నప్పుడే చదువుల్లో, ఇతరత్రా అన్ని విషయాల్లో రాణించగలుగు తారన్నారు. ప్రతి ఏటా రెండుసార్లు ప్రభుత్వ పరంగా చేపడుతున్న నలిపురుగుల నివారణ మాత్రలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పిల్లల తల్లిదండ్రులు క్రమం తప్పకుండా పిల్లలకు నలి పురుగుల నివారణ మాత్రలను వేయించాలన్నారు .ఇట్టి కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర వైద్యులు, ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయురాలు , ఏఎన్ఎం , ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# నాపై కుట్రలు చేసిన వారిని దేవుడే దండించాడు

- రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బల్దియాపై ఎంఐఎం జెండా ఎగురవేస్తాం
- కలిసి కట్టుగా శ్రమిస్తే 2028లో కరీంనగర్ ఎమ్మెల్యే సీటు మనదే
- ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్

**సూర్య, కరీంనగర్ టౌన్**



నన్ను ఎంఐఎం పార్టీ అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని కుయుక్తులు పన్ని, ఎంఐఎం పార్టీలో చీలికలు తెచ్చి విచ్ఛిన్నం చేయాలనే పన్నాగంతో, నాతో తమపార్టీ కార్పొరేటర్లు లేరని, ఎంఐఎంలో గులాం అహ్మద్ ఒంటరి వాడయ్యాడని అసత్య ప్రచారాలకు తెరలేపారని, నాపదవి నేటికీ పదిలంగా ఉందని, నాపై కుట్రలు చేసిన వారు పదవులు కోల్పోయారని, వారిని దేవుడే దండించాడని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎంఐఎం పార్టీ అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు బుధవారం రాత్రి నగరంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయంలో పవిత్ర బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈద్ మిలాప్ కార్యక్రమంలో గులాం అహ్మద్, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో తనని గెలిపిస్తే, పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ శక్తులకు కరీంనగర్లో చోటు లేకుండా చేస్తానని, కొందరు బీఆర్ఎస్ నేతలు ఇచ్చిన హామీ ఏమైందని, వాళ్లు కరీంనగర్ ప్రజలకు ఇచ్చిన మాట ఎందుకు నిలబెట్టుకోలేకపోయారని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇద్దరు ఓసీలు ఒక బీసీ పోటీ చేస్తే బీసీలంతా ఒక్కటై బిజెపి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించారన్నారు. ఇప్పుడు ఎవరికి ఎవరు ద్రోహం చేశారో స్పష్టంగా కరీంనగర్ నియోజకవర్గ ప్రజలకు అర్థమవుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ముస్లిం ఓటు బ్యాంకు ప్రభావం ఏ మాత్రం చూపలేదని, ముస్లింలంతా ఒక్కటై బిఆర్ఎస్ లేదా కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు వేసినాగానీ, ఈ రెండు పార్టీలు గెలవలేవని కుండబద్దలు కొట్టారు. గెలిచిన అభ్యర్థి మెజారిటీ కంటే ముస్లింల ఓట్లు సగం మాత్రమేనన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీతో పొత్తు ఉండదని ఖచ్చితంగా ఈసారి ఎక్కువ స్థానాల్లో పోటీ చేస్తామని, నగరపాలక సంస్థపై ఎంఐఎం జెండాను ఎగురవేస్తామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి మేయర్ డిప్యూటీ మేయర్ తో పాటు కోఆప్షన్లన్నీ కైవసం చేసుకుంటామన్నారు. కలిసికట్టుగా శ్రమిస్తే 2028లో కరీంనగర్ ఎమ్మెల్యే స్థానం సైతం మనదేనన్నారు. ఇందుకోసం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంఐఎం నాయకులను, కార్యకర్తలను కోరారు. డివిజన్లో మెజార్టీ ప్రజల మద్దతు ఉన్న వారికే టిక్కెట్లు ఉంటాయని, సర్వే ఆధారంగా, తమ అధినేతతో పాటు ఎన్నికల పరిశీలకుల సలహాలు సూచనలు పాటిస్తూ టికెట్ల కేటాయింపు ఉంటుందన్నారు. గతంలో తమ పార్టీ అంతర్గత విషయాలను, బయట శత్రువులకు చేరవేసిన వారి విజ్ఞతకే వదిలిపెడుతున్నానని, శత్రువులతో చేతులు కలిపిన వాళ్లు ఎవరైనా సరే ప్రజల్లో విశ్వాసం కోల్పోతారని పేర్కొన్నారు. పవిత్ర బక్రీద్ మాసం సందర్భంగా ఎంఐఎం విజ్ఞప్తి మేరకు ఘనమైన ఏర్పాట్లు చేసిన నగర పాలక సంస్థ మేయర్, కమిషనర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీలు సయ్యద్ మొయినుద్దీన్ ఖాద్రి యూసుఫ్, ఆతిఫ్ ఆతిన, ఖమరొద్దీన్, ఖాజా, ఇబ్రహీం, కార్పొరేటర్లు అఖిల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, నాయకులు అలీ బాబా, అజర్, మాజిద్ హుస్సేన్, వాజిద్ అలీ, సాజిద్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

- యాదవ సోదరులు అధైర్య పడవద్దు
- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు : సంఘ స్వామి యాదవ్

**సూర్య, వేములవాడ**



రాజన్నా సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల స్కామ్ రూ. 700 కోట్ల సంబంధించి గత బి.ఆర్.ఎస్ పాలకులకు,స్కామ్ తో సంబంధమున్న అధికారులు, ప్రజాప్రతినిధులకు ఉచ్చు బిగుస్తుందని, స్కామ్ తో ప్రత్యక్షంగా,పరోక్షంగా సంబంధమున్న ఎవరినీ విడిచి పెట్టె ప్రసక్తే లేదని,ఇప్పటికే ఈ స్కామ్ కు సంబంధించి ఈ.డీ,సీబీఐ విచారణ కొనసాగుతోం దని అన్నారు.త్వరలోనే దోషులు ఎవరనేది ప్రజలకు తెలుస్తోందన్నారు. గత ప్రభుత్వాలు చేసిన తప్పులు పునరావృతం కాకుండా ప్రతీ యాదవ కుటుంబానికి న్యాయం చేయాలన్నదే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు.గతంలో గొర్రెల యూనిట్లకు డబ్బులు చెల్లించి, గొర్రెల యూనిట్ కొరకు పొందని యాదవ సోదరులకు వారు కట్టిన డబ్బులు తిరిగి చెల్లించే ప్రక్రియ ప్రారంభమైందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఇప్పటికే జిల్లా కలెక్టర్ల ఖాతాల్లో ఉన్న యాదవ సోదరుల డబ్బులను తిరిగి వారి ఖాతాల్లోకి బదలాయించడం జరుగుతుందని, యాదవ సోదరులు ఆందోళన చెందవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కూరగాయల కొమురయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్,ఫాక్స్ డైరెక్టర్ తోట రాజు, బీసీ సెల్ నియోజకవర్గ ఇంచార్జి అంబటి చంద్రశేఖర్,నాయకులు కూర దేవయ్య,ఖమ్మం గణేష్, వనపర్తి శంకర్,లింగంపల్లి కిరణ్,వస్తాద్ కృష్ణ, తంగేళ్ల గణేష్,పోతుగంటి వెంకన్న, పబ్బ శ్రీనాథ్, మహదేవుని అంజయ్య తదితరులు ఉన్నారు.

## మల్యాల లోఅంగన్ వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీపీ రవళి

**సూర్య, మల్యాల**



మండల కేంద్రంలోని మూడవ అంగన్వా డి కేంద్రాన్ని గురువారం మల్యాల ఎంపీపీ అగంతం రవళి వంశీధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంబంధిత కేంద్రం టీచర్ అందుబాటులో లేకపోవడం కేవలం ఆయా మాత్రమే ఉండడంపై ఎంపిపి ఆరా తీశారు, ఈ విషయమై ఐసిడిఎస్ సిడిపిఓ కి సమాచారం అందించగా సూపర్వైజర్ రాజశ్రీ కేంద్రానికి చేరుకుని టీచర్ లాంగ్ లీవ్ లో ఉందని ఇన్చార్జి తో నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఎంపీపీ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను సక్రమంగా తెరవాలని, ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాన్ని పిల్లలకు లబ్ధిదారులకు సకాలంలో అందజేయాలని అన్నారు, కేంద్రంకు సరఫరా చేస్తున్న కోడిగుడ్లు తక్కువ పరిమాణం కలిగి ఉన్నాయని గుర్తించారు, కేంద్రానికి చిన్నారుల హాజరు శాతం పెంచేలా కృషి చేయాలని సూచించారు.

## బార్ అండ్ రెస్టారెంట్లలో మున్సిపల్ అధికారుల తనిఖీలు

### పలు రెస్టారెంట్లకు జరిమానాలు...

**సూర్య-పెద్దపల్లి టౌన్**

పెద్దపల్లి పట్టణంలోని బార్ అండ్ రెస్టారెంట్లను మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించి నాణ్యత మరియు పరిశుభ్రంగా లేని పలు రెస్టారెంట్లకు 15,000 రూపాయలు జరిమానాలు విధించారు. ఈకార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు డి.రమాకాంత్,పి.అనిల్ కుమార్,సానిటరీ ఇన్స్పెక్టర్ పులిపాక రాజు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ముస్త్యాల చెరువుల మరమ్మతులు వెంటనే చేయండి

- ఇరిగేషన్ డి.ఈ వినతి పత్రం ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు..

**సూర్య, మంథని**



రామగిరి మండలం ముస్త్యాల గ్రామం లో చెరువుల, కుంటల నుండి రైతుల పొలాలకు నీళ్లు పోయే తూముల యొక్క షెటర్లు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని దీంతో వానకాలం పంట సాగు చేసుకోవడానికి రైతులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే చెరువు మరమ్మత్తులు చేపట్టాలని ఇరిగేషన్ డి. ఈ రాజేందర్ కు గురువారం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుందిళ్ల సురేష్, ముస్త్యల గ్రామ అధ్యక్షుడు సుందిళ్ల కృష్ణ, జనరల్ సెక్రటరీ జక్కుల యాదగిరి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. దీంతో వెంటనే స్పందించిన డిఈ తక్షణమే సమస్య పరిష్కారానికి వర్క్ ఇన్స్పెక్టర్ సదానందం గ్రామానికి పంపించారు. అనంతరం సమస్య గురించి సదానందం డి.ఈ రాజేందర్ కు వివరించగా త్వరలోనే చెరువు మరమ్మ త్తులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు సుందిల్ల రాజయ్య, సుందిల్ల శంకర్, సుంకరి సమయ్య, గుర్రం నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రీయింబర్స్మెంట్ బకాయి నిధులు వెంటనే మంజూరు చేయాలి

- శాంతి దీక్షకు తరలిన ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు
- ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు : ఆయాచితుల జితేందర్ రావు

**సూర్య, వేములవాడ**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల కు ప్రభుత్వం నుంచి రావాల్సిన రియింబర్స్మెంట్ బకాయిలు సుమారు రూ. 1800 కోట్లు టోకెన్లు ఇచ్చినప్పటికీ గత రెండు సంవత్సరాల నుండి నిధులను విడుదల చేయడం లేదని,దీంతో కళాశాలల నిర్వహణ చాలా ఇబ్బందికరంగా మారిపోయిందని,ఇప్పటికైనా ప్రభుత్వం తొందరగా పెండింగ్ టోకెన్లను విడుదల చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ,పీజీ కళాశాల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో అన్ని కళాశాలల యాజమాన్య సభ్యులు హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద గల ధర్నా చౌక్ వద్ద శాంతి దీక్షను చేయడం జరిగిందని శాతవాహన యూనివర్సిటీ ప్రైవేట్ యాజమాన్యం సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు ఆయాచితుల జితేందర్ రావు వెల్లడించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్య సంఘ సభ్యులు మాట్లాడుతూ పెండింగ్ టోకెన్లను తొందరగా విడుదల చేయాలని, 2023 - 2024 విద్యా సంవత్సరానికి బడ్జెట్ ను పూర్తి మొత్తాన్ని విడుదల చేసి కళాశాలను ఆదుకోవాలని కోరారు. గురువారం నిర్వహించిన శాంతి దీక్షలో శాతవాహన యూనివర్సిటీ యాజమాన్య సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు ఆయాచితుల జితేందర్ రావు, ట్రెజరర్ శేఖర్ రెడ్డి, ఈసీ మెంబర్స్ గూండా శ్రీకాంత్,నీలి భూమేష్,విష్ణు,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కార్యాలయం ఉద్యోగుల సమయపాలనకు కట్టుదిట్టమైన చర్యలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ కొత్తగూడెంలోని కార్పొరేట్ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగుల సమయపాలనకు కట్టుదిట్టమైన చర్యలు పాటించాలని డైరెక్టర్(పా) ఎన్.వి.కె.శ్రీనివాస్ సర్కులర్ జారీ చేశారు. ప్రధాన కార్యాలయంలోని ఉద్యోగుల హాజరును సమీక్షించగా, సమయపాలన మరియు క్రమబద్ధతకు సంబంధించి కఠినమైన క్రమశిక్షణను వెంటనే అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుంచి ఉదయం 09.30 గంటల నుంచి మధ్యాహ్నం 01.00 గంటల వరకు, భోజన విరామం మధ్యాహ్నం 01.00 గంటల నుండి మధ్యాహ్నం 01.30 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్ మధ్యాహ్నం 01.30 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు పని చేయాలని సూచించారు. ఉద్యోగులందరూ ప్రతిరోజూ ఉదయం 09.30 గంటలకు డ్యూటీ కి రిపోర్ట్ చేయాలని, అయితే, ఉదయం మరియు సాయంత్రం సెషన్లలో డ్యూటీకి రిపోర్ట్ చేయడానికి 10 నిమిషాల గ్రేస్ పీరియడ్ అనుమతించబడుతుందని తెలిపారు. మార్నింగ్ సెషన్, లంచ్ బ్రేక్, ఆఫ్టర్నూన్ సెషన్ లో పని చేయడానికి అనుమతించబడిన ఉద్యోగులకు సంబంధించి, సంబంధిత అధికారులు జారీ చేసిన లేఖను (సాఫ్ట్ కాపీ లేదా హార్డ్ కాపీ) ఎస్ అండ్ పిసి సిబ్బందికి చూపిస్తే అనుమతినిస్తారని తెలిపారు. దీనికి సంబంధించి, ఎస్ అండ్ పిసి సిబ్బంది ప్రధాన కార్యాలయం ప్రవేశ ద్వారం వద్ద గట్టి నిఘా ఉంచేందుకు, మరియు గ్రేస్ టైమింగ్ల తర్వాత ప్రధాన కార్యాలయ ప్రధాన గేట్లను మూసివేయడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమయపాలనను పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డైరెక్టర్(పా) ఎన్.వి.కె.శ్రీనివాస్ తెలిపారు.

## ఊటూరు చైర్మన్ అనర్హత వేటుపై కోర్టు స్టే

**సూర్య, మానకొండూర్**

మండలంలోని ఊటూరు ప్రాథమిక వ్యవసాయ సహాయక సహకార సంఘం చైర్మన్ ముద్దసాని ప్రదీప్ రెడ్డి పై అనర్హత వేటు వేస్తూ జిల్లా సహకార అధికారి ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. కాగా చైర్మన్ ముద్దసాని ప్రదీప్ రెడ్డి వరంగల్ ట్రిబ్యునల్ కోర్టును ఆశ్రయించడంతో అనర్హత వేటు పై స్టే విధిస్తూ ఉత్తర్వులను జారీ చేసినట్లు చైర్మన్ ముద్దసాని ప్రదీప్ రెడ్డి తెలిపారు.కాగా గురువారం ఊటూరు ప్రాథమిక వ్యవసాయ సహాయక సహకార సంఘం కార్యాలయంలో ముద్దసాని ప్రదీప్ రెడ్డి తిరిగి బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు అతనిపై కక్ష సాధింపులో భాగంగా తప్పుడు ఆరోపణలు చేసి సొసైటీ పేరును బధనం చేయాలని చూస్తున్నారని అన్నారు. సంఘంలో ఎలాంటి అవినీతి జరగలేదని సొసైటీలో ఐదు గ్రామాలకు చెందిన సభ్యులకు గాను ఐదు కోట్ల రూపాయల డిపాజిట్లు ఉన్నాయని సభ్యులు ఎవరు కూడా ఎలాంటి ఆందోళనకు గురికావద్దని ఆయన తెలిపారు. త్వరలోనే లక్ష్మీపూర్ గ్రామంలో పెట్రోల్ డీజిల్ బంకును తిరిగి పున ప్రారంభిస్తున్నట్లు ప్రదీప్ రెడ్డి తెలిపారు.